# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 1, ఏప్రిల్, 2023 | 16 పేజీలు




## కంటివెలుగు క్యాంపును తనిఖీచేసిన కలెక్టర్



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

2లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 42



# పంతుళ్ల.. పోరు బాట



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు మరోసారి పోరుబాట పట్టారు. పెండింగ్ బిల్లుల మంజూరుకై ఈ నెల 24న కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 28న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు నిబంధనల మేరకు 1వ తేదీన చెల్లించడం లేదు. పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదు. మిగులు బడ్జెట్ రాష్ట్రంలో నాన్ ప్లాన్ కింద చెల్లించబడుతున్న వేతనాలు అందరికీ 1వ తేదీన ఇవ్వకుండా ఒక్కో జిల్లాలో ఒక్కో తేదీన చెల్లిస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.

బిల్లుల విడుదలకు ఆందోళనలు

28న యుఎస్‌పిసి మహా ధర్నా

బకాయి వేతనాల విడుదలకు డిమాండ్

2 లో..





2 లో..

## మంగపేట మండలంలో భారీ వర్షం

**మంగపేట, ప్రభాతవార్త :**

గత 10రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మంగపేట మండలంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు గంట సేపు ఎడతెరపి లేకుండా కురిన భారీ వర్షం మిర్చి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. భారీ వర్షానికి కళ్ళాల్లో ఆరబెట్టిన మిర్చి కొట్టుకు పోయింది. మిర్చి తోటలు నేలకొరిగి చెట్టు మీద ఉన్న మిర్చి గాలి, వర్షానికి రాలిపోయి తీవ్ర నష్టం జరిగింది.

తడిసిన మిర్చి

రైతుల్లో ఆందోళన

మిర్చి పంటలకు తీరని నష్టం

## అయ్యో పాపం అంగన్‌వాడీ కేంద్రం



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

అయ్యో పాపం .. సమస్యల్లో చదువులమ్మ .. మండల కేంద్రంలో ఉన్న ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మారుమూలలలో గల బడులు, అంగన్‌వాడీ కేంద్రాలను ఇంకేమి పట్టించుకుంటారనే ఆరోపణలు వస్తున్నాయి. తాడ్వాయిలోని ఆశ్రమ హై స్కూల్‌కు ఎదురుగా ఉన్న రోడ్డు పక్కనే అంగన్‌వాడీ కేంద్రం -1 నడుస్తుంది. చాలా మంది పిల్లలు చదువుకునేందుకు వస్తున్నారు.

2 లో..

అంగన్‌వాడీ కేంద్రానికి దారి లేక చిన్నారుల అవస్థలు

వర్షాలు కురిస్తే ఇబ్బందులు పడాల్సిందే..

## 13ఏళ్లకే ఆగిన గుండె

ఆర్ధరాత్రి గుండెపోటుతో బాలిక మృతి

విషాదంలో బోడతండ



2లో...

**మరిపెడ, ప్రభాతవార్త**

ఆడుతూ.. పాడుతూ.. గడపాల్సిన పసి గుండెకు ఎంత కష్టం వచ్చిందో.. 13ఏళ్ల పసి హృదయం ఇగ నేను కొట్టుకొను అని ఆగింది.. సాయంత్రం వరకు తోటి మిత్రులతో సరదాగా ఆడిపాడిన బాలిక గుండె హఠాత్తుగా ఆగి తిరిగిరాని లోకాలకు వెళ్లింది. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ఆ తల్లిదండ్రులకు గుండెపోటు కడుపుకోత మిగిల్చింది.

# పంతుళ్ల పోరు బాట

(మొదటి పేజీ తరువాయి..)

ఎంతో మంది ఉపాధ్యాయులు బ్యాంకు లోన్లు తీసుకున్నారు. సకాలంలో చెల్లించలేక ఫెనాల్టీలు, అధిక వడ్డీలు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. జిపిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ చెల్లించబడక నెలల తరబడి ఎదురు చూడక తప్పడం లేదు. లోన్ల మంజూరుకు ఐదు నుండి పది నెలల సమయం పడుతుంది. కొందరికి ఏడాది దాటినా ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. మరి కొందరికి రుణాలు మంజూరు అయినట్లు చూపిస్తుండగా డబ్బులు చేతికి అందక ఇబ్బందులు పడుతున్నారు. జిపిఎఫ్ మంజూరు చేయబడిన వెంటనే అభ్యర్థుల ఖాతాల నుండి తగ్గిస్తున్నారు. సంబంధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి పట్టే కాలానికి వడ్డీ నష్టపోవాల్సి వస్తుంది. జీపీఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ మాత్రమే కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను ఆర్థిక సంవత్సరం ముగిసే లోపే క్లియర్ చేయాల్సి ఉంటుంది. మెడికల్ రీఎంబర్స్‌మెంట్, సరెండర్ లీవులు, సప్లిమెంటరీ బిల్లులు ఏమీ మంజూరు కావడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెండింగ్ బిల్లుల విడుదల కోసం నిత్యం ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు రాష్ట్ర సచివాలయం వరకు వెళ్తున్నారు. బిల్లుల చెల్లింపులో క్రమపద్ధతి ఉండడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం గడువు మార్చి 31లోపు చెల్లింపులు కాకపోతే బిల్లులన్నీ చెల్లకుండా పోతాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తిరిగి కొత్త ఆర్థిక సంవత్సరంలో గత సంవత్సరం మాదిరిగానే బిల్లులను రీవాలిడేట్ చేయించుకోవాల్సి ఉంటుంది. లేదా అవే బిల్లులను కొత్తగా రీసబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరో వారం రోజుల్లో 2022-23 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నప్పటికీ పెండింగ్‌లో ఉన్న వివిధ బిల్లులు ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ కాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బిల్లులకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు పోరుబాట పట్టారు. ట్రెజరీలలో పాస్ కాబడి ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్థిక బిల్లులకు నిధులు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఎయిడెడ్, కాంట్రాక్టు, గౌరవ అధ్యాపకుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలంటున్నారు. ప్రభుత్వ కళాశాలలకు రీపార్టియేట్ చేయబడిన ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులకు గత ఆరు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నందున వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు ఈ నెల 20న పోరాట కమిటీ నాయకులు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం కూడా అందజేశారు. నిధులు విడుదల చేయకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. 2021 ఏప్రిల్, మే నెలల పిఆర్‌సి బకాయిలు 18 వాయిదాలలో విడుదల చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి 10 మాసాలు గడిచినా కేవలం 3/4 వాయిదాలు మాత్రమే విడుదల అయ్యాయని పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు 2021 జూన్ నుండి అక్టోబర్ వరకు చెల్లించాల్సిన పిఆర్‌సి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. నెలల తరబడి ఆర్థికశాఖ ఆమోదానికై ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులకు నిధులు విడుదల చేయకపోతే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రికి కూడా వినతిపత్రాలు అందజేశారు.

# మంగపేట మండలంలో భారీ వర్షం





(మొదటి పేజీ తరువాయి..)

గత 10రోజులుగా మంగపేట మండలంలో ఎదో ఒక గ్రామంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి, అదే విధంగా వడగళ్ళ వర్షం కురిసి వరి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. సరే ఇంతటితో పోయిందను కున్న వర్షం శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం రైతులను తీవ్ర ఇబ్బందులకు, నష్టాన్ని గురి చేసి ంది, కమలాపురం, మంగపేట గ్రామాల్లో ఒక్క సారిగా బారీ వర్షం పడటంతో వర్షపు నీటికి కళ్ళాల్లో మిర్చి కొట్టుకు పోయాయి దీనితో రైతులు పట్టాలు, చీరలు అడ్డుపెట్టి కొంత వరకు పంటను రక్షించుకున్నారు. కొన్ని మిర్చి కళ్ళాల్లో తడిసి ముద్దయ్యాయి. గాలి కూడా రావడంతో మిర్చి మొక్కలు నేలకొరిగాయి, దీనితో రైతులో కన్నీళ్లే మిగిల్చాయి. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కంటివెలుగు క్యాంపును తనికీచేసిన కలెక్టర్

## మహిళ వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

**స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి, ప్రభాతవార్త:** స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని చాగల్లు గ్రామ రైతు వేదికలో, రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన కంటివెలుగు క్యాంపును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం తనిఖీ చేశారు. అదేవిధంగా డివిజన్‌కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ప్రతీ మంగళవారం జరుగుతున్న ఆరోగ్య మహిళా వైద్యశిబిరాల గురించి సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంటివెలుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్యాంపుల పరిధిలో ఉన్నవారందరికి సమాచారం అందించి కంటివెలుగు వైద్యపరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఏరియా ఆస్పత్రిలో సిబ్బంది వివరాలు, ల్యాబ్ టెస్టులు, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్, మందుల పంపిణీ తదితర అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యపరీక్షలకు ఆస్పత్రికి వచ్చే ప్రజలకు సరైన వైద్యం అందించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం మహిళా దినోత్సవం రోజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని ప్రతీ మంగళవారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆడవారికి రక్తహీనత తదితర మహిళలకు చిన్నపిల్లలకు సంబంధించిన వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్యపరీక్షల ద్వారా మహిళలు చిన్నపిల్లలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వైద్యపరీక్షలలో అవసరం ఉన్న వారిని జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేయాలని అవసరం లేని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ వైద్యపరీక్షలకు హాజరయ్యే వారికోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఇన్‌చార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ రాజశేఖర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# 13ఏళ్లకే ఆగిన గుండె

(మొదటి పేజీ తరువాయి..)

ఈ హృదయ విధారక సంఘటన మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బోడతండాలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బోడ లక్‌పతి, వసంత దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. రెండో సంతానంగా బోడ స్రవంతి(13) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. శ్రీరామనవమి సందర్భంగా పాఠశాలకు సెలవుకావడంతో సాయంత్రం వరకు తండాలో తోటి పిల్లలతో ఆడుకొని నాయనమ్మ వద్ద నిద్రించింది. తెల్లవారుజామున ఆయాసపడుతూ నాయినమ్మను లెపి కుప్పకూలిపోయింది. తల్లిదండ్రులు నిర్మాణంలోఉన్న కొత్త ఇంటి వద్ద నిద్రించగా అందుబాటులో ఉన్న బాబాయ్ వచ్చి సీపీఆర్ చేసి ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లారు. కాని అప్పటికే బాలిక మృతిచెందినట్లు వైద్యుడు తెలుపడంతో కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారిమృతి విషయం తెలుసుకున్న చుట్టుప్రక్కల గ్రామాల వారు తండోపతండాలుగా వచ్చి బాలిక మృతదేహానికి నివాళులు అర్పించారు. ఇంత చిన్నవయసులో గుండెపోటుతో మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగింది. ముద్దులోలికే చిన్నారిని చూసి ప్రతి ఒక్కరు కన్నీటిపర్యంతమయ్యారు.

# అయ్యో పాపం అంగన్‌వాడీ కేంద్రం

(మొదటి పేజీ తరువాయి..)

సీసీ రోడ్డు దిగగానే మట్టి రోడ్డు బురద ఉంటుంది. ఆ మట్టి రోడ్డులోనే నీరు నిల్వతో బురదగా అవుతుంది. దాని నుండే నడుస్తూ పిల్లలు అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆఫీసులకు కూతవేటులో గల ఈ కేంద్రం నడుస్తుంది. దీని వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేకపోలేదు. రోడ్డు లేకపోవడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు మాత్రం మండల పరిధిలోని ఎన్నెన్నో గ్రామాలకు వెళ్తున్నారు. సీసీ రోడ్లను వేస్తున్నారు. కానీ అంగన్‌వాడీ కేంద్రానికి మాత్రం కనీసం మొరం రోడ్డు కూడా నిర్మిద్దామనే ఆలోచన అదికారులకు, ప్రభుత్వానికి లేకుండా పోయింది. ఇదిలా ఉండగా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం కూడా మండల కేంద్రంలోనే కూతవేటు దూరంలోనే ఉన్నప్పటికి ప్రాజెక్టు ఉన్నతాధికారులు సీడీపీవో కానీ, సూపర్‌వైజర్‌లు కానీ, కేంద్రాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. కనీసం సమస్యలనైనా వెలుగులోకి తీసుకురాకపోవడం వాళ్ళ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. పాలక పక్షం ప్రజాప్రతినిధులు అయినా దృష్టి పెట్టి సమస్యను పట్టించుకోవాలి. మండల అభివృద్ధి అధికారులు కూడా దృష్టి పెట్టకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ఈ చదువుల తల్లి ప్రగతిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. జడ్పీటీసీ కానీ, ఎంపీపీ కానీ ఒకసారి సందర్శిస్తే విషయం తెలుస్తుందని గ్రామస్తులు అంటున్నారు.




# ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సారపాక, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం గత 9 ఏండ్లుగా దేశంలో కార్పొరేట్ మతోన్మాద అనుకూలంగా విధానాలను అమలు చేస్తూ, రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సీ.ఐ.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జే.రమేష్ పిలుపునిచ్చారు. ఈ విషయమై బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం ప్రాంతంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సీఐటీయూ కో.కన్వీనర్ గుంటక కృష్ణ, పాల్గొన్నారు.

# బీఆర్‌టీయూ ట్రేడ్ యూనియన్ అఫిలియేషన్ అందుకున్న సానికొమ్ము

**సారపాక, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ పార్టీ అనుబంధంగా ఇప్పటివరకు కొనసాగిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం (టీఆర్ఎస్‌కేవీ)ను ముఖ్యమంత్రి కేసిఆర్ టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చిన నేపథ్యంలో దానికి అనుబంధంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్‌గా కార్మికులకు సేవలందించడం జరుగుతుందని, ఈ యూనియన్‌కు సంబంధించిన అఫిలియేషన్‌ను బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు గంజి రాంబాబు చేతులమీదుగా శుక్రవారం ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి హైద్రాబాద్‌లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పోటు నరసింహారావు, సతీష్‌యాదవ్, కంది రాజశేఖర్‌రెడ్డి, బిజ్జం బాలకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి సీతమ్మకు బంగారు కిరీటం బహూకరించిన పద్మ



**లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:** 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే శ్రీరాముల వారి పుష్కరమహా పట్టాభిషేకం సందర్భంగా భద్రాచలం రాములవారి సన్నిధిలో కొల్ల పద్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఎంపీటీసీల సంగం శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ దంపతులు పాల్గొని రామాలయంలో దీపాలు వెలిగించి పూజలు చేసారు. రామకోటి రాసి మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యలతో బాగుండాలి అని కోరుకున్నారు. ఎప్పుడూ పట్టాభిషేకంలో రామయ్యకు మాత్రమే బంగారు కిరీటం పెట్టేవారమని, ఈ సంవత్సరం సీతమ్మ వారు పుట్టిన సంవత్సరం కాబట్టి పట్టాభిషేకంలో సీతమ్మకు కూడా బంగారు కిరీటం పెట్టామని అన్నారు. గురువారం సీతారాముల వారి కళ్యాణానికి శుక్రవారం జరిగిన మహా పుష్కర పట్టాభిషేకానికి వచ్చి చూసినందుకు ఆనందంగా ఉంది. ఆ రామయ్య చల్లని చూపు మన అందరి మీదా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

## - ఎమ్మెల్యే నరేందర్,

## కార్పొరేటర్, గందె కల్పన నవీన్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ ప్రభుత్వం ద్వారా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వీరి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం శ్రీ దుర్గేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభించిన గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందరి సహకారంతో రాష్ట్రంలో అందత్వాన్ని రూపుమాపాలని పిలుపునిచ్చారు. అనంతరం డివిజన్లో సత్య ఆసుపత్రి ఎదురు గల్లీలో దూదేకుల వాడులో గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేషన్ తాగునీటి నల్ల లేక వాడలోని దాదాపు 33 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తమ సొంత ఖర్చుతో కొత్త నల్లా కనెక్షన్లు వాడకు తెప్పించడమే కాకుండా త్రాగునీటి నిల్వకు గాను వాటర్ నల్ల హౌస్‌ను నిర్మించారు. దీని ప్రారంభోత్సావానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి స్థానిక కార్పొరేట్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, జర్నలిస్టు పాషా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని రవి, కుక్కడప్పు దయాసాగర్, శంకర్‌సింగ్, వలబోజు శ్రీనాథ్, సంతోష్, కర్ణాకర్, గుజ్జుల ఉమేష్, గజ్జల శ్రవణ్, డాక్టర్ మోహన్‌రావు, జోష్ణ, దివ్య, ఆశా వర్కర్స్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని రవి, కుక్కడప్పు దయాసాగర్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ లతీఫ్‌ను సత్కరించిన ఈవో అద్దంకి

ఐనవోలు,మార్చి31,ప్రభాతవార్త:



ఐలోని శ్రీమల్లికార్జునసా ్వమి దేవాలయం బ్రహ్మోత్సవాలు మూడు నెలలు కొనసాగగా పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ ఎండి లతీఫ్ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాలల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సమర్ధవంతంగా తమ విధులు నిర్వర్తించి పలువురి మన్ననలు పొందారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ లతీఫ్‌ను ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు స్వామివారి జ్ఞాపికతో కూడిన చిత్రపటాన్ని అందించి శాలువాతో సత్కరి ంచి అభినందించారు.కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి శ్రీనివాస్, అర్చకులు నందనం భానుప్రసాద్‌శర్మ,నందనం మధుశర్మ,పాతర్లపాటి నరేష్‌శర్మ,జూనియర్ అసిస్టెంట్స్ కిరణ ్‌కుమార్,మధుకర్,నారాయణరావు,తిరుమలేశ్,సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ

గోవిందరావుపేట ప్రభాతవార్త:



రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపనకు శుక్రవారం బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు ఈదునూరి వెంకటపాపిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాల మధ్య ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు పాపిరెడ్డి పార, గడ్డపారతో తవ్వగా, మహిళలు పూజలతో ఘనంగా బొడ్రాయయి ప్రతిష్టాపన శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మే నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ప్రతి కుటుంబం, కుటంబ సభ్యులు అందర భాగస్వాములై విజయవంతంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మోహర్ బ్రదర్స్, కాట్రగడ్డ సతీష్‌కుమార్, కాట్రగడ్డ సుధీర్‌కుమార్, అనిశెట్టి రామకృష్ణ, జీవం కృష్ణమూర్తి, సంపెల్లి శ్రీనివాస్, పగడాల వాసిరెడ్డి, మద్దినేని తేజరాజు, ఎల్లావుల రాజశేఖర్, మాకేటి నాగేశ్వరరావు, దుబ్బాక రాజు, ఇరుగుపైడి, సెగ్గోజు రవీంద్రచారి, ఉపేంద్ర చారి, బజారు శ్యాంప్రసాద్, మద్ది అనంతరెడ్డి, బొబ్బ ప్రభాకర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, సామ రవణమ్మ, ముక్కల బచ్చమ్మ, పన్నాల వజ్జిరమ్మ, రామ నరసమ్మ, లక్ష్మి, సమ్మక్క, పల్లపు లక్ష్మి, గండికోట సమ్మయ్య, సుధాకర్ గౌడ్, సంఘ సురేందర్, కొమురపాలెం ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా దేవదానం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:

భద్రాచలం న్యాయవాదుల సంఘానికి జరిగిన ఎన్నికల్లో 6 ఓట్ల మెజార్టీతో కోట దేవదానం విజయం సాధించినట్లు భద్రాచలం అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల అధికారి కె.విద్యాసాగర్, అంబేద్కర్‌లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి అడ్వకేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ఎన్నిక కోసం జరిపిన ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా కోట దేవదానం, వైస్ ప్రెసిడెంట్‌గా పులుసు తురణి, జనరల్ సెక్రటరీగా కె.నవీన్, జాయింట్ సెక్రటరీగా నర్మద, కోశాధికారిగా సాధన, పల్లి సతీష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్‌గా తిరుమలరావు, ఎన్నికయ్యారన్నారు. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఎన్నికల్లో కోట దేవదానంకు 37, చైతన్యకు 31, జయరాజ్‌కు 18 ఓట్లు పడగా దేవదానం ప్రెసిడెంట్‌గా 6 ఓట్ల మెజారిటీతో అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారన్నారు.

## డెయిరీ నిర్మాణానికి భూమి పూజ అవాస్తవం

### లోక్యా తండా అధ్యకుషరాలు మురావత్ సుజాత

వేలేరు ప్రభాతవార్త మార్చి 31:



మండల కేంద్రంలోని లోక్యాతండాలో డెయిరీ నార్మాణనికి భూమి పూజ చేసినట్లు ఒక నత్రికలో మార్చి 30న, ప్రచునితమైన వార్త అవాస్తవమని లోక్యా తండా డెయిరీ అధ్యక్షరాలు మురావత్ సుజాత తెలిపారు. అది పూర్తిగా ఒక ప్రైవేటు వ్యక్తికి సంబంధించినదనిన, డెయిరీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ముల్కనూర్ మహిళ కో ఆపరేటివ్ డెయిరీ నిర్యాణానికి భూమి పూజ సర్పంచ్ మురావత్ అనురాధ లింగం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వచ్చి విర్త అవాస్త వమని, కొంతమంది అవగాహన రాహిత్యంలో చేసిన పొరపాటు అని అన్నారు. కార్యదర్శి అజ్మీర రేష్మి మాట్లా డుతూ ప్రస్తుతం ఉన్న అద్దె భవనాన్ని వేరే చోటికి తరలిస్తున్నామని, అంతే తప్ప డెయిరీ భూమి నిర్మాణాకి పూజ చేయలేదని అన్నారు. గ్రామ అధ్యక్ష కార్యదర్శుల ప్రమేయం లేకుండానే పత్రికలకు తమ పేర్లు ఇవ్వడం బాధాకరబని అన్నారు. ఇలా మరోసారి పునరావృతం అయితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పరీక్షరాసే విద్యార్థులకు ప్యాడ్స్ వితరణ

వేలేరు ప్రభాతవార్త మార్చి 31:

జడ్పిహెచ్ఎస్ మల్లికుదుర్ల 10వ తరగతి విధ్యార్థులకు తమ జూనియర్ విధ్యార్థులు ఎచ్ఎం దుర్గాభవాణి అధ్యక్షతన ఆత్మీయ వీడుకోలు పలికారు. అనంతరం పదో తరగతి పరీక్ష రాయబోతున్న విధ్యార్థులకు మల్లిఖార్జున్ ఫర్టిలైజర్ యజమాని బోజ్జ రాజు, మల్లి ఖార్జున్ స్వంత ఖర్చులతో ప్యాడ్స్ పెన్నులు తదితు వస్తువులు వితరణ చేవారు. ఈ సంధర్బంగా యజమాని బోజ్జ రాజు యాదవ్ మాట్లాడుతూ నేను చిన్నప్పుడు ఇదే పాఠశాలలో చదువుకున్నానని అదే అభిమానంతో ఏదో ఒకటి చేయాలని ఉద్దేవంతో ప్రతి సంవత్సరం పదోతరగతి చదువుకునే విధ్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు తదితు వస్తువులు వితరణ చేస్తున్నట్లు తెలిపారు. విధ్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం దుర్గా భవాణి. జడిపటిసి చాడ సరిత, గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గోవిందా సురేశ్, ఎంపిటిసి బాల్నె వెంకటేశ్వర్లు పాఠశాల అధ్యాపకులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ కలెక్టర్‌ను సన్మానించిన మేయర్

### బల్దియా అధికారులు, జేఏసీ నాయకులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



వరంగల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి స్మార్ట్ సిటి సమావేశంలో పాల్గొనడానికి(ఇంచార్జి కమీషనర్‌గా) ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్యను నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం కౌన్సిల్ హాల్‌లో శాలువాతో సత్కరించి పూల మొక్కను, పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బల్దియా డిప్యూటి కమీషనర్ అనిసూర్, రషీద్, జేఏసీ అధ్యక్షులు గౌరి శంకర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిహెచ్‌వో శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, బిఎల్ శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, నరేందర్, సంతోష్‌బాబు, సారంగం, రవికిరణ్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులపై తేనెటీగల దాడి

గూడూరు (కొత్తగూడ), మార్చి 31, ప్రభాతవార్త

తేనెటీగల దాడి నుండి తప్పించుకునేందుకు బావిలో దూకిన రైతు సోదరుల్లో అన్న మృతి చెందగా తమ్ముడు క్షేమంగా బయటపడిన సంఘటన కొత్తగూడ మండలంలోని ఎదళ్లపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. మండల వాసుల నుండి అందిన సమాచారం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఎదళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు సోదరులు కొండ్రేటి సంజీవరెడ్డి, కొండ్రేటి జనార ్ధన్‌రెడ్డిలు తమ గ్రామ సమీపంలోని నీలంపల్లి శివారులో ఉన్న తమ పొలం పనుల కొరకు శుక్రవారం ఉదయం వెళ్లారు. కాగా అక్కడ పనులు చేసుకుంటున్న క్రమంలో సమీపంలోని చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా లేచి వీరి వెంట పడి దాడి చేశాయి. వాటి బారి నుండి తప్పించుకునేందుకు సంజీవరెడ్డి, జనార్ధన్‌రెడ్డిలు పక్కనే ఉన్న ఓవ్యవసాయబావిలో దూకారు. అయితే అన్న సంజీవరెడ్డికి ఈత రాకపోవడంతో నీళ్లలో మునిగి ఆయన మృతి చెందాడు. తమ్ముడు జనార్ధన్‌రెడ్డి క్షేమంగా బయటపడ్డాడు. ఈ సంఘటనతో ఎదళ్లపల్లి గ్రామంలో విశాదం అలుముకుంది.

# కాటారం వార్త

# దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి..

*మొగుళ్లపల్లి, మార్చి 31, ప్రభాతవార్త*

ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంచనగిరి వీరేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరేకుల సంక్షేమం కోసం అహర్నిషలు కష్టపడుతున్న వ్యక్తిపై అకారణంగా దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. అనంతరం ఇటీవల మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మారావును ఈసందర్భంగా ఆరేకుల సంక్షేమ సంఘం జిల్లా, మండల నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో



రాష్ట్ర నాయకులు అడగాని జగన్మోహన్ రావు, రంపిస రవీందర్ రావు, లాండే శంకర్ రావు, జిల్లా నాయకులు ఖరాబు మలహార్ రావు, రక్తాన్ని గోపాలరావు, లాండే సాంభశివ రావు, లోనే శివాజీ, మండల అధ్యక్షుడు జమలాపురం లక్ష్మణ రావు, ఆరేకుల సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి, గణేస్ పల్లి సర్పంచ్ తిప్పారపు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి బాసటగా పూర్వ విద్యార్థులు

*మల్హార్‌రావు, మార్చి 31, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన సూదమల్ల రంగయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందగా తన చిన్నానాటి పదవ తరగతి 1991-92వ బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం రంగయ్య దశదిన కర్మ సందర్భంగా రంగయ్య కుటుంబాన్ని పరమార్శించి రూ.11వేలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. రంగయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. చిన్ననాటి మిత్రుడు చనిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాన్ని పూర్వ విద్యార్థులైన చిన్ననాటి మిత్రులు బాసటగా నిలవడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ వాల యాదగిరి రావు, బండారి సంపత్ కుమార్, కుక్కడపు వెంకటేశ్వర్లు, అక్కల నారాయణ, శ్రీనివాస్, బాలయ్య, గుంటకు తిరుపతి, పులి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్ల పరామర్శ

*మల్హార్‌రావు, మార్చి 31, ప్రభాతవార్త*



మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురు బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. శుక్రవారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆకుల రవి తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రుద్రారం గ్రామ పరిధిలోని నాయక్‌పల్లి గ్రామంలో గాదే పవన్ సతీమణి శ్రావణి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని చల్లా పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో వారి వెంట యాదవ సంఘం మండల అధ్యక్షులు బొంతల రాజు యాదవ్, దుర్గం చిన్నయ్య, మల్లేష్, మేడిపల్లి సర్పంచ్ సుధాకర్, లిక్కి శ్రీనివాస్, డోలి అర్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల తాసీల్దార్‌గా సుమన్ బాధ్యతలు స్వీకరణ

*చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త*



చిట్యాల తాసీల్దార్‌గా బి.సుమన్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ సమ్మయ్యను మొగుళ్లపల్లికి బదిలీ చేశారు. మొగుళ్లపల్లి తాసీల్దార్‌గా ఉన్న సుమన్‌ను చిట్యాలకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు తాసీల్దార్ సుమన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## అవార్డు అందుకున్న నవాబుపేట సర్పంచ్ సాయిసుధా

*చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త*



మండలంలోని నవాబుపేట గ్రామం నేషనల్ అవార్డు ఎంపికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికయ్యింది. ఈమేరకు ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుచరిత ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డిని సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, డిపిఓ ఆశాలత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 2న చంద్రబోస్‌కు సన్మాన కార్యక్రమం

*చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త*

ఆస్కార్ అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత కనుకుంట్ల చంద్రబోస్‌కు ఆయన స్వగ్రామమైన చల్లగరిగలో వచ్చే నెల 2న ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన సహచరుడు దావు వీరారెడ్డి, సర్పంచ్ కర్రే మంజుల-అశోక్ రెడ్డిలు తెలిపారు. నాటు నాటు పాటతో చల్లగరిగ గ్రామాన్ని ప్రపంచానికి గుర్తు చేసిన చంద్రబోస్‌కు గ్రామం రుణపడి ఉంటుందని చెప్పారు. సన్మాన కార్యక్రమానికి గ్రామస్థులంతా హజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## జిల్లా కమిటీలో మండలం నుండి ఇద్దరికి చోటు

*చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త*



ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీలో చిట్యాల మండలం నుండి ఇద్దరు జర్నలిస్టులకు జిల్లా అసోసియేషన్ ప్రాతినిధ్యం కల్పించింది. జిల్లా ఉపాధ్యక్షునిగా కట్కూరి మొగిలి, సహయ కార్యదర్శిగా గుర్రం రామచంద్రు(చదు)లను ఏకగ్రీవంగా నియిమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేల్లి మల్లేష్, వర్కింగ్ ప్రసిడెంట్ బందెల రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సమ్మయ్యలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సమస్యల సాధన కోసం ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలలకు చెందిన సుమారు 50మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిభిరంను ప్రారంభించిన కౌన్సిలర్

*భూపాలపల్లి, మార్చి31, ప్రభాతవార్త*



భూపాల పల్లి మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డు సుభాస్‌కాలనీలో కంటివెలుగు శిభిరంను శుక్రవారం కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న, సిహెచ్ఓ ఒనపాకల రాజయ్య, సిబ్బంది మహేశ్వరి, స్వాతి, చంద్రకళ, శిరిష పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం

**-ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, మార్చి 31, ప్రభాతవార్త*

ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. కాటారం మండలకేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తించిన లాల్ మహమ్మద్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఎంపిపి సమ్మయ్య హాజరై మాట్లాడారు. పదవిలో ఉన్నాన్నండ్లు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా లాల్ మహమ్మద్ దంపతులకు పూలమాలలు, శాలువాలు, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాటారం, మహాముత్తారం యంపిడిఓలు మాలోత్ శంకర్ నాయక్, పెద్ది ఆంజనేయులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, మహాముత్తారం జడ్పీటీసీ లింగమల్ల శారధ, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, ఏపిఓ ఎన్.వెంకన్న, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ



కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, సన్మాన గ్రహీత బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న బీఏ,బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బీఎస్సీ ఒకేషనల్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 9నుంచి 27వరకు నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షల ఫలితాలను శుక్రవారం సాయంత్రం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ ఆచార్య న్న ఐలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రిన్సిపల్ఐలయ్య విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పరీక్షలకు మొత్తం 1160మంది దరఖాస్తు చేసుకోగా 1099మంది పరీక్ష రాయగా 453మంది 41.21శాతం ఉత్తీర్ణత సాధించినట్లు



తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ విభాగాల వారీగా.. బీఏ మొత్తం 425మంది పరీక్షరాయగా 148మంది ఉత్తీర్ణత (34.82శాతం) పాసయ్యారు. బీకాం విభాగంలో 220మంది పరీక్ష రాయగా 102మందికి( 46.36శాతం) ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో 431మంది పరీక్షరాయగా 192మంది(44.54) శాతం ఉత్తీర్ణత సాధించారు. బీఏ ఆనర్స్ విభాగంలో 17మంది పరీక్షరాయగా 9మంది ఉత్తీర్ణత (52.94)శాతం ఉత్తీర్ణత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ విభాగంలో 1099మంది విద్యార్థులు పరీక్ష రాయగా 453మంది (41.21) శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ పరీక్షల విభాగం అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, కళాశాల పరీక్షల విభాగం అధికారి డాక్టర్ రాజు, ఆచార్య శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణలత, కళాశాల సహాయక రిజిస్ట్రర్ డాక్టర్ నరసింహారావు, పరీక్షల విభాగం నిర్వాహకులు డాక్టర్ గిరిప్రసాద్, పీఆర్వో డాక్టర్ ఆదిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల అక్రమ అరెస్టులు ఖండించిన కాంగ్రెస్‌నాయకులు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్శిటీ తెలంగాణ విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25న కెయుసీ ఆడిటోరియం గ్రౌండ్‌లో సంఘర్షణ సభకు అనుమతి ఇచ్చారు. ఆ మరుసటి రోజు ఆడిటోరియం గ్రౌండ్‌లో ఇసుక, కంకర, ఐరన్ సిమెంట్‌తో నింపి పెట్టడం జరిగిందని, సభ తేదీ ఈనెల 29న మార్చబడింది, సంఘర్షణ సభకు అనుమతి ఇవ్వడం జరిగింది, వైస్‌ఛాన్సలర్ మాట మార్చి సభకు అనుమతి లేదని పోలీసులచే కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేయూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, పీసీసీ ప్రతినిధి పొన్నం ప్రభాకర్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి కెయూ పోలీస్‌స్టేషన్‌కు తరలివెళ్లి విద్యార్థి సంఘాల నాయకులను పరామర్శించి అనంతరం పోలీసులతో మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు విద్యార్థి సంఘం నాయకులను విడిచిపెట్టారు.

## ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గాదె సమ్మయ్యకు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :*



కేయూ ఫార్మసీ విద్యార్థులకు అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గాను ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.గాదె సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనసన్మానం చేశారు. ఈసందర్భంగా సమ్మయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సమాజంపట్ల బాధ్యతతో సేవాభావంతో, క్రమశిక్షణతో, విద్యతోపాటు విలువలతో కూడిన సమసమాజంను నిర్మించాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు కులమతాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కష్టపడి చదివి ఫార్మసీ కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకరావాలని కోరారు. ప్రొ.వై. నరసింహారెడ్డి, ప్రొ.జె.కృష్ణవేణి, ప్రొ.ఎన్.ప్రసాద్, డా.స్వరూపారాణి, డా.ఎన్.నాగరాజు, డా.సయేదా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

*పర్వతగిరి, మార్చి 31, ప్రభాతవార్త*

విద్యార్థులు పది పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించడంతో పాటు ఆపై చదువుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని చౌటపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లింగారెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో వీడ్కోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల పది విద్యార్థులందరు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సోమయ్య, ఉపాధ్యాయులు, హరీష్, ఫ్లోరెన్స్, శ్రీను, బిక్షపతి, మజార్, లతా, లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## బోధనలో నూతన పోకడలపై అవగాహన అవసరం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :*



బోధనలో నూతన పోకడలపై అవగాహన అవసరం అని కాకతీయ విశ్వవిద్యాలయ సైన్స్ విభాగాల డీన్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విభాగాధిపతి ఆచార్య సిజె.శ్రీలత అధ్యక్షతన మెట్ ల్యాబ్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ అనే అంశంపై నిర్వహిస్తున్న ఐదురోజుల కార్యశాల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం భౌతికశాస్త్రంలో దీని వినియోగం పెరిగిందన్నారు. కేవలం భౌతికశాస్త్రమే కాదని గణితం, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, ఇంజనీరింగ్‌లోకూడా దీని వినియోగంపై పెరగిందన్నారు. విద్యార్థులు పరిశోధకులు దీనియొక్క ప్రాథమిక అంశాలు, ఉపయోగాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యశాలకు హాజరైన అధ్యాపకులు ఈ అవగాహనను తమ బోధనలో వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుల, విశ్రాంత ఆచార్యులు ఆచార్య గోపికృష్ణ,ఆచార్య గంగాధర్‌రెడ్డి, డాక్టరన ప్రసాద్‌తోపాటు విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య బి.వెంకట్రామరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగమాట్ల పంపిణి

*రాయపర్తి, మార్చి 31, ప్రభాతవార్త*



మండలంలోని కొత్తూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం 27 మంది విద్యార్థులకు 7వేల రూపాయల విలువ కలిగిన యోగా మ్యాట్లను దొమ్మటి సుభాస్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నోముల రంగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ వసుందర్‌నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్షాలు

**- రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :*

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ అంశంపై ప్రతిపక్షాలు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని, ప్రతిపక్షాల రాజకీయ కుట్రలకు విద్యార్థులు బలికావద్దని - రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి విద్యార్థులను కోరారు. శుక్రవారం కేయూ ప్రాంగణంలో టీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన మొదటిసారి లక్షా ముప్పైరెండువేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పూర్తిచేసిందని, రెండోసారి ప్రభుత్వంలో 90వేలకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీచేసిందన్నారు. బండి సంజయ్‌కి చిత్తశుదినద ఉంటే కేంద్రంలో ఖాళీగా ఉన్న




పదిలక్షల ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగాలను ప్రకటించే విధంగా ఒత్తిడి చేయాలని, సెంట్రల్ యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న 11,500ఉద్యోగాలను కూడా భర్తి చేసి నిరుద్యోగులకు అండగా ఉండాలని డిమాండ్‌చేశారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారని ఇద్దరుచేసిన తప్పును ప్రతిపక్షాలు వ్యవస్థపై,నాయకులపై రుద్దడం సమంజసం కాదన్నారు. విద్యార్థి ఉద్యమకారుల సమస్యలపట్ల ప్రభుత్వం మొదటినుంచి సానుకూల ధృక్పథంతో ఉందని, విద్యార్థులు ప్రతిపక్షాల మాయలోపడి తమ ఉజ్వలమైన భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో డా.బొల్లికొండ వీరేందర్, మాజీ కార్పోరేటర్ జోరిక రమేష్, డా.పి.కొమురయ్య, బైరపాక ప్రశాంత్, శరత్‌చంద్ర, ఆరురి రంజిత్, రాజ్‌గోపాల్, రాజేందర్, సుమన్, రామూర్తి, వీరు,నాగరాజు, తిరుపతి, విష్ణు, కళ్యాణ్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# పౌరహక్కుల దినోత్సవంలో సమస్యల వెల్లువ

నల్లబెల్లి, మార్చి 31, (ప్రభాతవార్త)

ప్రతి నెల చివరి రోజున జరిగే పౌర హక్కుల దినోత్సవంలో భాగంగా దళిత వాడల్లో ఏర్పడిన సమస్యల వెల్లువ జరిగిన సంఘటన మండలంలోని రుద్రగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం రుద్రగూడెం గ్రామంలోని దళితవాడలో తహసీల్దార్ దూలం మంజుల అధ్యక్షతన నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ సభలో దళిత వడలో ఉన్న సమస్యలను స్థానికులు సభ దృష్టికి తీసుకొచ్చారు. దళిత వాడలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలానికి ఇప్పటి వరకు పత్రాలు ఇవ్వకపోవడంతో పాటు అంతర్గత రోడ్లకు ఇరువైపుల విద్యుత్ స్థంబాలు లేక ఇబ్బందులు పడుతున్నామని దీంతో పాటు వాడిన మురికి నీళ్ల డ్రైనేజీలు లేక ఎక్కడికక్కడ నిల్వ ఉండి ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు



ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని తమ దృష్టికి వచ్చిన సమస్యలపై సంబంధిత శాఖాధికారులకు తెలియజేసి పరిష్కరించే విధంగా చొరవ చూపుతామని తహసీల్దార్ మంజుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, ఏపిఎం సునిత, ఉపాధిహామి ఏపివో వెంకటనారాయణ, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



మండలంలోని 32 మంది లబ్ధిదారులకు 10లక్షల విలువ కలిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే మా బాధ్యత. రాజకీయాలతో సంబంధం లేకుండా పైసా లంచం ఇవ్వకుండా నిరుపేదలైన ఎంతో మంది సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల్లో రక్తహీనతను తొలగించాలి

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



బాలికల్లో ఎదురయ్యే సమస్యల్లో ప్రధానమైన రక్తహీనతను తొలగించాలని జడ్పీఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి అన్నారు. శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికలకు చిరు ధాన్యాలు, రక్తహీనతను గురించి వివరిస్తూ చిరు ధాన్యాలు, చిరు ధాన్యాలతో చేసిన పదార్థాలకు, ఐరన్ రిచ్, ఫుడ్స్‌ను, పండ్లు, కూరగాయలు, ఆకు కూరలను ఒక ఎక్స్‌హిబిషన్ పెట్టి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ మార్తా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రూప్సీ, హెల్త్ ఏఏఎన్ఎం కవిత, అంగన్వాడీ టీచర్ నల్లా శారతి, వాణి, గౌసియా, సునీత, కొమురమ్మ, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రమేష్‌యాదవ్

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొమ్ము రమేష్‌యాదవ్‌ను శుక్రవారం ప్రకటించారు. 2023-24 సంవత్సరం కోసం బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులు తండా సారంగపాణి, అంబటి శ్రీనివాస్, తొగరు నర్సింహారెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పుట్టపాక రవి, ప్రధానకార్యదర్శిగా సిలువేరు కిరణ్‌కుమార్, సహాయకార్యదర్శిగా కొంగరి రాజు, కోశాధికారిగా పోనుగోటి అజయ్‌లను ఎన్నుకున్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి

నల్లబెల్లి, మార్చి 31, (ప్రభాతవార్త)

అప్పుల బాధతో ఉరివేసుకొని ఒ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని రేలకుంట్ల గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన ఆజ్మీర కొండయ్య(48) అను వ్యక్తి అప్పుల బాధతో భార్యతో గొడవ జరుగగా మనస్థానికి గురై మృతిని చిన్న కుమార్తె ఇస్లావత్ ప్రమీల ముగ్ధుపురం గ్రామంలో ఉండగా వారి ఇంటికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో సాయంత్రం 7.30 నిమిషాలకు దులానికి ఉరి వేసుకొని ఈ నెల 30న మృతిచెందాడు. మృతుని భార్య జానాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ పేర్కొన్నారు.

## కాలువపై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



సాగునీటి కాల్వపై అక్రమ నిర్మాణాలు తొలగించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని సాగునీటి పారుదల శాఖ ఈఈ సాల్మాన్ హెచ్చరించారు. మండలంలోని మహేశ్వరం లక్నెపెల్లి గ్రామాల మధ్య నుంచి ఎస్ఆర్ఎస్‌పి డీబీఎం 40 అనుసంధాన కాల్వ బిట్స్ విద్యా సంస్థల నుంచి మహేశ్వరం రాములునాయక్‌తండా సమీపం నుంచి పోతుంది. కాగా ఇట్టి కాల్వపై పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రాజారాం కాల్వపై అనుమతి లేకుండా నిర్మాణం చేశారు. అదేవిధంగా బాలాజి విద్యా సంస్థల యాజమాన్యం కాల్వలోకి వృధా నీరును పైపుల ద్వారా వదులుతుంది. ఇట్టి విషయమై సాగునీటి అధికారులు సాల్మాన్‌తో పాటు డీఈ సంతోష్, ఏఈ కిరణ్మయిలు అక్రమ దారులను పిలిచి తక్షణమే అక్రమ నిర్మాణం తొలగించాలని సాగునీటి కాల్వల నుండి రైతుల పొలాలకు సాగునీరు అందించాల్సి ఉంటుందని కాల్వలు ఆక్రమించుకొని ఇష్టారీతిని కట్టడాలు చేయడం తగదని అటు డాక్టర్‌ను ఇటు బాలాజి విద్యా సంస్థల యాజమాన్యాన్ని హెచ్చరించి నోటీసులు జారిచేయనున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ఖానాపురం, మార్చి 31, (ప్రభాతవార్త)



టిఆర్ఎస్ పార్టీ మీడియా ఇంచార్జి దాసరి రమేష్ తండ్రి దాసరి బిచ్చం గుండెపోటుతో మృతి చెందించగా శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతునికి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, వేజెల్ల కిషన్‌రావు, కుంచారపు వెంకటరెడ్డి, బొడ్డిడి పూర్ణచందర్‌తో పాటు పాల్గొన్నారు.

## చిత్తుపొత్తు ఆటగాళ్ల అరెస్టు

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



పట్టణంలోని ద్వారకపేట శివారు ఫిల్టర్ బెడ్ వద్ద డబ్బులు పెట్టి చిత్తు పొత్తు ఆట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఏసీపీ సంపత్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఫిల్టర్ బెడ్ వద్ద డబ్బులు పెట్టి చిత్తు పొత్తు ఆట ఆడుతున్నారనే సమాచారం తెలియడంతో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి దాడి చేయగా 17 మది ఆట ఆడుతున్నట్లు గమనించి 7 గురిని అదుపులోకి తీసుకోగా 10 మంది పారిపోయినట్లు తెలిపారు. 7గురి వద్ద నుంచి ఏడు ద్విచక్ర వాహనాలు, 4 మొబైల్ ఫోన్లు, రూపాయలు 31105 రూపాయలు స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ఆలకుంట రవి, రాపోలు సురేందర్, దొంతరబోయిన రమేష్, షేక్ అబ్దుల్లా, రాపోలు నమ్మయ్య, నిమ్మనబోయిన శ్రీనివాస్, దారంగుల సూర్యం ఉన్నారని మిగతా వంది మందికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సిఐ పులి రమేష్, ఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్‌లు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ఖానాపురం, మార్చి 31, (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అడ్డిచర్ల మల్లయ్య(71) మోటర్‌ను రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై క్రిందపడిపోగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపినట్లు తెలిపారు. మృతుని కుమారుడు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సహకార సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలి

- రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి
- సహకార సంఘాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, మార్చి 31, (ప్రభాతవార్త)

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 29వ సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రైతులు సకాలంలో రుణాలు చెల్లించి మళ్లీ రుణాలు పొందాలన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులకు వద్దకు వెళ్లి ఎక్కువ వడ్డీతో రుణాలు పొందవద్దన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచుతుందన్నారు. సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుడిపెల్లి ధర్మారెడ్డి, డైరెక్టర్లు నల్లా శ్యామ్‌సుందర్‌రెడ్డి, సంజీవరావు, మేర్గు రాజు, పురుషోత్తం, ముకిడె ప్రభాకర్, అజ్మీర సాంబయ్య, కోమాండ్ల సూరయ్య, నరహరి సునిత రాజ్‌కుమార్‌రెడ్డి, నరహరి భాస్కర్‌రెడ్డి, తుమ్మలపెల్లి సదానందం, హన్మకొండ లలిత బాబు, సీవో రాజయ్య, సిబ్బంది సుధాకర్, సోమ ఓంకార్, చొప్పరి రజిని కుమార్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి ములుగు జిల్లా కార్యవర్గం ఎంపిక

**తొమ్మిది మండలాల**

**కమిటీల నియామకం**

**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు**

**డా. మొగుళ్ల భద్రయ్య**

**ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్**

**లక్కాకుల రమేష్**



*ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :* జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ములుగు జిల్లా కమిటీ కార్యవర్గంతో పాటు తొమ్మిది మండల కమిటీల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను నియమించారు. నేషనల్ చైర్మన్ డా. మహ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య మరియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోలోజు రామ్మూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ లక్కాకుల రమేష్‌లు మండల కార్యవర్గాలను ప్రకటించారు. గౌరవ సలహాదారుడిగా మహ్మద్ రియాజ్, చల్లూరి మహేందర్, రేండ్ల సంతోష్, అధ్యక్షులుగా ఫాల్గియా రాజశేఖర్ నాయక్, ఉపాధ్యక్షులుగా మల్యాల మనోహర్, కుంట ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు ప్రవీణ్, అధికార ప్రతినిధి పర్వతాల రమేష్, మహిళా ప్రతినిధి గుర్రం సుభాషిణి, సంయుక్త కార్యదర్శులు బేతంచర్ల అశోక్, అక్కపెల్లి అరవింద్, స్టేట్ ఇసి మెంబర్స్‌గా పిల్లల రాణి, మహ్మద్ సర్వర్, గులగట్టు సంజీవలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ములుగు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అజ్మీర దేవిసింగ్, సాధు రాకేష్, వెంకటాపూర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బొచ్చు రాజేందర్, బి. సమ్మయ్య, గోవిందరావుపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా గోపు స్వరాజ్య లక్ష్మీ, బోడ హట్య నాయక్, తాడ్వాయి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఆలం శ్రీనివాస్, బండారి జగదీష్, ఏటూరునాగారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా అల్లం చంటి యాదవ్, కన్నాయిగూడెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా తాడూరి శ్రీధర్, భిక్షపతి, మంగపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా గాదె శ్రీనివాసచారి, మేడిద సతీష్, వాజేడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా పాయం అజయ్, వెంకటాపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా మైన క్రిస్టియన్ దాస్, రాయుడు జయరాజ్‌లను నియమించడం జరిగింది. త్వరలో హైదరాబాద్ లో జాతీయ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి వివిధ రాష్ట్ర అధ్యక్షులతో పాటు తెలంగాణ రాష్ట్ర పలు కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం చేపడుతామని రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా కన్వీనర్ లక్కాకుల రమేష్, రాష్ట్ర నాయకులు రాజు, రామ్మూర్తి తెలిపారు.

# ములుగు వార్త

## బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వేణుగోపాలచారి

**కోశాధికారిగా బానోతు స్వామిదాస్**

**ప్రధాన కార్యదర్శిగా మేకల మహేందర్**



*ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :* ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం జరిగాయి. బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా చక్రవ ర్తుల వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేందర్, కోశాధికారిగా బానోత్ స్వామిదాస్ లను బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎం. వెంకటేశ్వర్ రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వై. నర్సిరెడ్డి, ఎం. వినయ్ కుమార్, బాలుగు చంద్రయ్య, రంగోజు భిక్షపతి, బి. శ్యాం ప్రసాద్, కె. సునీల్ కుమార్, కొండి రవీందర్, మేకల మానస, ఎం. సాయిబాబు, ఎస్. చిరంజీవి, ఆర్. శ్రీనివాస్, రాజేందర్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్, డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో సీపీఆర్‌పై శిక్షణ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినవ్, మౌనికలు సిపిఆర్ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని, బాధితుడికి హృదయ స్పందనలు ఆగిపోయినప్పుడు బాధితుడి ఛాతిపై రెండు చేతులతో రెండు, మూడు నిమిషాలు నొక్కాలని, దీనితో హృదయ స్పందనలు యధావిధిగా కొనసాగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ నామకరం చందుగాంధీ, ఎంపీపీ సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లే భాస్కర్, తహసీల్దార్ బైరి విరాస్వామి, ఎంపీడీఓ పనిచంద్ర, సర్పంచులు, కార్యదర్శులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.




## పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి

*గోవిందరావుపేట ప్రభాతవార్త:* మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్షలు ఈనెల 3వ తేదీ నుంచి రాసే విద్యార్థులకు పూర్వ విద్యార్థి కాట్రగడ్డ సతీష్‌కుమార్ స్టేషనరీ మెటీరియల్ గిఫ్ట్‌గా ఇచ్చి ప్రోత్సహించారు. శుక్రవారం మండలంలోని పసర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్స్ తదితర స్టేషనరీ వస్తువులను పూర్వ విద్యార్థి సంతోష్ పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సూడి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింది. అనంతరం స్టేషనరీ దాతా సతీష్ మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఏకాగ్రతతో, ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు, ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని సూచించారు. ఓఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఏప్రిల్ 3వ తేదీ నుంచి, పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని, ఫలితాలలో మంచి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని అన్నారు. మరియు 100 గిఫ్ట్‌గా అందించిన కాట్రగడ్డ సతీష్‌కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి గోంది దివాకర్‌తోపాటు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా అధికార ప్రతినిధిగా రమేష్



*ఏటూర్‌నాగారం,మార్చి 31,ప్రభాతవార్త:* జాతీయ మానవహక్కుల సంఘం ( ఎన్.హెచ్.ఆర్.సి) జిల్లా అధికార ప్రతినిధిగా పర్వతాల రమేష్ నియమితులైయ్యారు. శుక్రవారన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర నాయకులు పోజులు రామ్మూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ లాక్కాకుల రమేష్, జిల్లా అధ్యక్షుడు ఫాల్గియ రాజశేఖర్‌లు నియామక పత్రాలను రమేష్‌కు అందజేశారు. జాతీయ మానవహక్కుల సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన పర్వతాల రమేష్ ఈ సందర్భంగామాట్లాడుతూ నా పై నమ్మకముంచి ఈ అవకాశం ఇచ్చినందుకు పేరు పేరున ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి పరీక్షలు చేయించుకోవాలి

**-సర్పంచ్ కావిరి పద్మ**



*కన్నాయిగూడెం ప్రభాతవార్త:* బుట్టయి గూడెం గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం సర్పంచు పద్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ పద్మ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక గొప్ప పథకం కంటివెలుగు పథకమని ఆమె అన్నారు. 17 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరుడు ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. బుట్టయిగూడెం గ్రామంలో కంటి పరీక్షలు వారం రోజులపాటు చేస్తారని ఆమె అన్నారు. అలాగే కంటి పరీక్ష అనంతరం అవసరమైతే కంటి అద్దాలు కూడా ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగాం సమ్మక్క, డాక్టర్ సుజాత, ఆప్తలాజిస్ట్ భాగ్య, పంచాయతీ కార్యదర్శి అబ్బు ప్రవీణ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీలత, ఏఎన్ఎం ఊర్మిల, ఆశ వర్కర్స్ రమాదేవి, శ్రీలత, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాపూరి వెంకటయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిన్ని కృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ సభ్యుడు లొంగుబాటు



*ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :* మావోయిస్టు పార్టీ యాక్షన్ టీం కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు ములుగు జిల్లా ఓఎస్డి ఎదుట శుక్రవారం లొంగిపోయారు. అప్పటి మిలీషియా కమిటీ కమాండర్ ప్రోద్బలంతో 2016 లో మిలీషియా లో చేరారు. పూజారి కాంకేర్ ఆర్‌పిసి లో సోడి నర్సింగరావు దగ్గర ఒక సంవత్సరం పనిచేశాడు. ఈ కాలంలో అతడు 12 బోర్ వెపన్ కలిగి ఉనా న్డని, 2017 వ సంవత్సరంలో అతను పార్టీ సభ్యునిగా పదోన్నతి పొందాడు. అక్కడి నుండి చర్ల స్పెషల్ గెరిల్లా స్క్వాడ్ కి బదిలీ చేయబడ్డాడు. ఇక్కడ లచ్చన్న ఆధ్వర్యంలో పనిచేశాడు. అక్కడి నుండి అక్టోబర్ 2020 వరకు పార్టీ సభ్యునిగా పనిచేశాడు. ఆ సమయంలో 303 రైఫిల్‌ను మోయడం జరిగింది. ఆ తర్వాత 2020లో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొంది దామోదర్ ప్రొటెక్షన్ టీం కి బదిలీ అయి, యాక్షన్ టీం సభ్యునిగా తీసుకున్నారు. అనంతరం యాక్షన్ టీం కమాండర్‌గా పదోన్నతి పొంది 2022 వరకు పనిచేశాడు. ఈ కాలంలో అతను ఎస్‌ఎల్‌ఆర్ వెపన్ ని వాడటం జరిగింది. ఇతని మీద రూ. 4 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టు నాయకులు దామోదర్, సుధాకర్ సూచనల మేరకు వెంకటాపురం మండల అలుబాకకు చెందిన భీమేశ్వర్ రావును, చత్తీష్‌ఘడ్‌లో ఇద్దరు డిఆర్‌జి కానిస్టేబుల్ లను కాల్చి చంపడం, ఇరలక్ష్మణ్, సోడి రఘులను చంపడంతో పాటు పలు నేరాలలో నిందితుడని ఓఎస్‌డి తెలిపారు. మావోయిస్టు భావజాలం పట్ల విరక్తి పొందడం, ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, దోపిడి సొమ్మును ముఖ్య నేతలు పంచుకోవడం, విపరీతమైన పనిభారం, తిండిలో తక్కువ క్యాడర్ పట్ల వివక్ష చూపడం, విచక్షణారహితంగా కొట్టడం మావోయిస్టు పార్టీని వీడడానికి

# అభివృద్ధిని చూసే బిజెపికి బలం : ఎమ్మెల్యే ఈటల



**నల్లబెల్లి, మార్చి 31, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వంలో దేశవ్యాప్త అభివృద్ధిని చూసే దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుత నాల్గవ వార్డు సభ్యులు బస్వరాజుల బాలరాజు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఈటెల రాజేందర్ సమక్షంలో శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఈటెల మట్లాడుతూ ప్రపంచ పటంలో భారతదేశాన్ని గొప్ప గుర్తింపు తెచ్చి సువర్ణ అక్షరాలతో లిఖించిన మహనీయుడు నాటి ప్రధాని వాజ్‌పయ్ అని ప్రస్తుతం ఆ సువర్ణ అక్షరాలను అందనంత ఎత్తులో నిలిపి ప్రపంచంలోనే భారత్‌కు ఏ దేశం సాటిరాదని ముందుకు తీసుకెళుతున్న దేశ ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి భలపరుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. దాని కోసమే వివిధ పార్టీలను వీడి బిజెపి వైపు యువత, ప్రజలు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు ప్రజలు చరమ గీతం పాడి బిజెపి జెండాను ఎగురవేస్తారని ఆయన గుర్తు చేశారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, పెంచల సతీష్, వల్లె రమేష్, బొట్ల పవన్, వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, ఉమ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## టస్మా డివిజన్ అధ్యక్షులుగా రమేష్



**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త:** టస్మా నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా పాషికంటి రమేష్(మదర్స్ ల్యాండ్)లను శుక్రవారం ఎన్నుకున్నారు. వరంగల్‌లో బిర్లా ఓపెన్ మైంట్ స్కూల్‌లో నిర్వహించిన ఎన్నికలో ప్రధానకార్యదర్శిగా షేక్ రంజన్‌అలీ, కోశాధికారిగా మరియాదాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరస్పాండెంట్ చంద్రారెడ్డి, కమలాకర్‌రావు, గోపాల్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, ఎస్డీ జహంగీర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ ఆసుపత్రి అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మంపేట గ్రామానికి చెందిన బొంత సారయ్య కొమురమ్మలకు లలిత రమ అనే ఇద్దరు కవల పిల్లలకు గత ఏడాది క్రితం ఒకే వేదికగా వివాహం జరిగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే లబ్ధిపొందిన కళ్యాణలక్ష్మి ఎక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా ఒకేసారి చెక్కులను ఇరువురి కవలలకు అందజేశారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ ఇద్దరి కవలలు ప్రసవించి మగ పిల్లలకు జన్మనిచ్చారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి కేసిఆర్ కిట్‌ను ఇరువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గ్రామ సర్పంచ్ మోడెం సాగర్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గొండి పోలీస్టేషన్‌ను డీసీపీ ఆకస్మిక తనిఖీ



**దుగ్గొండి, మార్చి 31, ప్రభాతవార్త:** దుగ్గొండి పోలీస్టేషన్‌ను డీసీపీ కర్ణాకర్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. కేసులు ఏవిధంగా నమోదు చేయాలి, సెంట్రి డ్యూటి, కంప్యూటర్‌లో ఏవిధంగా కేసు నమోదు చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలన్నారు. ప్రజలతో సంబంధాలు పెట్టుకొని సమాచారాన్ని అందుకునే విధంగా చేయాలన్నారు. అనంతరం పలు అంశాలపై సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంపత్‌రావు, సీఐ ప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కార్యాలయ వాచ్‌మెన్ దాసరి మల్లేశం పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దాసరి మల్లేశం గత 17ఏళ్ల నుంచి సుదీర్ఘ సర్వీసు చేసి నేడు పదవీ విరమణ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, యుగంధర్, ఏతేశాం, దేవాసింగ్, మరియాగంగా భవాని, క్లాస్ ఫోర్ట్ యూనియన్, నాయకులు కిష్టయ్య, నాగరాజు, ఉస్మాన్, కోటయ్య, నరసింహులు, సాయిచరణ్ తదితరులు దాసరి మల్లేశంను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

# ఆగం పట్టిస్తున్న అకాల వర్షాలు

**గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త:** వేసవి ఆరంభంలో కురుస్తున్న అకాల వర్షాలు రైతన్నలను ఆగం పట్టిస్తున్నాయి. కష్టపడి సాగు చేసిన పంటలు చేతికందుతున్న సమయంలో హఠాత్తుగా సంభవిస్తున్న గాలివానలు, వడగళ్ల వర్షాలు ఊహించని నష్టం చేస్తున్నాయి. మొన్నటికి మొన్న మార్చి మొదటి వారంలో కురిసిన అకాల వర్షానికి మండలంలో సుమారు 1500 ఎకరాల్లో మక్కజొన్న పంటకు నష్టం జరగగా, అక్కడక్కడ మిర్చి, వరి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఇటీవలి కొన్ని రోజులుగా అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతమై ఉంటూ ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మక్కజొన్న సాగుతో పాటు వరి కూడా సాగు చేస్తున్నారు. వేసవిలో అకాల వర్షాలు కురియడం రైతన్నలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. మండలంలో శుక్రవారం కూడా అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురియడంతో రోడ్లపై ఆరబోసిన మక్కలు తడిసిపోయాయి. కంకి నూర్పిడి చేసిన తర్వాత తేమ తగ్గేందుకు మక్కజొన్నలను రైతులు రోడ్లపై ఎండలో ఆరబోస్తున్నారు. ఎండాకాలమే కద అన్న భరోసాతో ఉంటున్న రైతులకు అకాల వర్షం ఊహించని షాక్‌ను ఇస్తోంది. ఇదే పరిస్థితి శుక్రవారం చోటు చేసుకుంది.



ఆరోజు మధ్యాహ్నం ఉన్నఫళంగా వర్షం కురియడంతో ఆరబోసిన మక్కలు తడిసి పోయాయి. దీంతో రోడ్లపై మక్కలు ఆరబోసిన రైతులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది హుటాహుటిన మక్కలను బస్తాలలోకి ఎత్తే ప్రయత్నం చేయగా మరికొంతమంది మక్కలపై టార్పాలిన్లను కప్పి మళ్లీ వర్షం వస్తే తడవకుండా జాగ్రత్తపడ్డారు. ఇలా రైతన్నలతో ఆటాడుకుంటున్న వర్షం కారణంగా పండించిన పంటను అమ్ముకునే దశలో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

## విద్యార్థులు కసితో చదవాలి



**కురవి, మార్చి31, ప్రభాతవార్త:** విద్యార్థులు కసితో చదివి 100శాతం జీపిఏ సాదించాలని మండలంలోని సుదనపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయుడు ధరావత్ వెంకన్న అన్నారు. శుక్రవారం పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా నిలువాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు చిన్నమ్ ప్రదీప్‌కుమార్, జి.మాధవరావు, బి.కాంతారావు, ఎండి అజాద్‌పాషా, బి.అజయ్, ఎస్‌కె అస్మత్‌పాషా, ఆర్.సురేష్, బి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## చాపల తండాకు రాష్ట్రస్థాయి అవార్డు



**దోర్నకల్, మార్చి31, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతోపాటు స్వచ్ఛభారత్, పల్లెప్రకృతి, క్రీడామైదానం, నీటి సమృద్ధి విభాగాలకు సంబందించి సమస్యలను పరిష్కరించడంలో కృషిచేసిన మండలంలోని చాపలతండా గ్రామపంచాయతీకి గతంలో మండలస్థాయి గుర్తింపుతోపాటు అవార్డు, ప్రశంస పత్రాలు పొందారు. దానిలో భాగంగా శుక్రవారం హైద్రాబాద్‌లోని ఫ్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటిలో రాష్ట్ర మున్సిపల్‌శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు చాపలతండా సర్పంచ్ పాండునాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్‌లకు పురస్కార అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, డిపివో ధన్‌సింగ్, ఎంపిడివో అపర్ణ, ఎంపివో మీర్జామునవర్‌బేగ్ తదితరులు ఉన్నారు.

## డిఏఈఎస్ఐ శిక్షణను ప్రారంభించిన డీఏఓ

**- పురుగు మందులపై డీలర్లు అవగాహన పెంచుకోవాలి**

**- ములుగు జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్**

**ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని 40 మంది పురుగు మందుల డీలర్లకు డిప్లోమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్లు (డిఏఈఎస్ఐ) ప్రోగ్రాంను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డీలర్లకు 40 వారాల శిక్షణ పురుగు మందుల వాడకంపై రైతులకు ఇచ్చే సలహాలు, సూచనలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా గౌస్ హైదర్ మాట్లాడుతూ పురుగు మందుల పై డీలర్లు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. పురుగు మందుల వాడకంపై డీలర్లు శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతులకు అన్వయింపజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ అధికారి సంతోష్, కన్సల్టెంట్స్ బేగ్, సారంగం జిల్లాలోని డీలర్లు పాల్గొన్నారు.



# పంటలను పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ఐనవోలు,మార్చి31,ప్రభాతవార్త:** మండలంలోని నాగపురం గ్రామంలో ఇటీవల వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు.మొక్కజొన్న పంటలతో పాటు మామిడి తోటను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో 2250 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు.నష్టపోయిన రైతుల వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సేకరించారన్నారు. రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్, గ్రామ రైబస కో-ఆర్డినేటర్ వెంకటయ్య,ఏడీఏ దామోదర్‌రెడ్డి, హెచ్‌వో మానస,తహశీల్దార్ రాజేష్,ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి,ఏవో అడప కవిత,ఏఈవో బిందు,మాజీ ఉప సర్పంచ్ కొట్టం రాజు,రైతులు అనుముల నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## గట్టు మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



**వేలేరు ప్రభాతవార్త మార్చి 31:** వేలేరు మండలం మల్లికుదుర్ల శివారులోని గట్టు మల్లికార్జునస్వామి హుండీలను ఆలయ ఈఓ.అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ ధర్మాదాయ వరంగల్ డివిజన్ పరిశీలకులు జి.సంజీవరెడ్డి, అలయ కమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్ ఆలయ కమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 10 రోజులంకు సంబంధించిన 4 హుండీలను తెరిచి లెక్కించగా లక్ష 15వేల ఐదు వందల ఏడు రూపాయలు వచ్చిందని తెలిపారు. సంవత్సర ఆదాయం మొత్తం కలిపి 24 లక్షల 49వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు ఆదాయం వచ్చి ందని ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి, డైరెక్టర్ లు కుమారస్వామి, శ్రీలత రవీందర్, చేరాలు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, మహేష్ శర్మ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వివిధ రంగాల్లో అవగాహన కార్యక్రమం




**మామునూర్ ప్రభాతవార్త మార్చి 31:** వాగ్దేవి డిగ్రీ పిజీ కళాశాలల్లో వాణిజ్యం నిర్వహన విభాగం రాష్ట్ర స్థాయి యుజి కామర్స్ మెనేజ్‌మెంట్ స్టూడెంట్స్ మీట్ ఇన్ పినాకిల్ 2023 నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 264 మంది విధ్యార్థులు హాజరైన కార్యక్రమంలో బిజినెస్ ప్లాన్, క్విజ్, యాడ్ మానియా, పోస్టర్ ప్రెజెంటేషన్, బ్యాలెన్స్‌కా బాద్‌షా, ఐపిఎల్ బిడ్డింగ్ వంటి వివిద పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంకు ప్రముఖులు ప్రొఫెసర్ పి.వరలక్ష్మి, ప్రో:అమరవేణి, ప్రిన్సిపాల్ శేషాచలం, హజరై ముఖ్యోపన్యాసం చేశారు. వారి ప్రసంగంలో ఆచరణాత్మక పరిజ్ఞానం ప్రాముఖ్యతను పరశ్రమ భవిష్యత్తును రూపొందించడంలో దాని పాత్రను వివరించారు. సాఫ్ట్‌సిల్క్‌ను విధ్యార్ధి యెక్క వ్యక్తిత్వ వికాసానికి వాటి సహాకారం గురించి తెలిపారు. విధ్యార్ధులకు సర్వతోముఖంగా అభ్యాసన అనుభూతిని అందించేందుకు కళాశాల చేపట్టిన పలు కార్యక్రమాలపై చిర్చించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు మహుమతి, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్టివిస్ట్ సి.బి.ఆర్ వర్కర్స్, సమస్యలు పరిష్కరించాలి

**- నవతెలంగాణ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.అజీమ్**



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 31:** తెలంగాణ రాష్ట్రంలోని సొసైటీ చైర్మన్ ఎలిమినేషన్ ఫోవర్టీ డిబిఆర్ఎ ఆధ్వర్యంలో పనిచేస్తున్న 74పునరావాస కేంద్రాల నేషనల్ హ్యాండ్ క్రాఫ్ట్ సిబ్బంది ప్రొఫేషనల్స్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆక్టివిస్, సిబిఆర్ వర్కర్స్ ఆయాలు అందరూ తమ సమస్యల మీద శుక్రవారం రోజున నవతెలంగాణ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.అజీమ్ అధ్యక్షతన మినిష్టర్ క్వార్టర్స్‌లో గౌరవ మత్రి వర్యులు రూరల్ డెవలప్‌మెంట్, పంచాంయితీ రాజ్, వాటర్ సప్లయ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలపై మంత్రి వర్యులు సానుకూలంగా స్పందింస్తూ సంబంధిత అధికారులతో పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.ఆకారపు సురేశ్, ట్రెజరర్ డా.స్వాతి, సెక్రెటరీ ఎం.కిరణ్, సిబిఆర్ వర్కర్స్ బాల్నె యాకయ్య, బరిగెల శివ, వేముల శైలజ, గద్వాల్ తిప్పమ్మ, నల్గొండ పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట రోడ్డు ప్రక్కన పొంచి ఉన్న ముప్పు



**హసన్ పర్తి ప్రభాతవార్త:** హసన్‌పర్తి నుండి హుజురాబాద్ కి వెళ్లే 563 జాతీయ రహదారి నుండి హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలోకి వెళ్లే రోడ్డు పక్కన తెలంగాణ కేబుల్ నెట్ పేరుతో గ్రామ గ్రామానికి నెట్టు కలెక్షన్ ఇవ్వాలని సంవత్సరం క్రితంఏర్పాటు చేసారు. అందులో భాగంగా ప్రధాన రహదారి నుండి అరకిలో మీటర్ దూరం పోయిన తర్వాత ఒక ఛాంబర్ ఏర్పాటు చేసారు. చాంబర్ కోసం సంవత్సరం క్రితం తవ్వి అనంతరం దానిని పూడ్చకుండా ప్రధాన రహదారి పక్కన ఉండడంతో వాహనదారులు అదుపు తప్పి వాహనాలతో పడిపోతున్నారు. ఛాంబర్ పూడ్చక పోవడం వలన రాత్రి వేళల్లో ప్రయాణికులు ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారు. పూడ్చకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఛాంబర్ ను పూడ్చివేసి ప్రమాధాల నుండి కాపాడాలని కోరుచున్నారు.

## మాట్వాడ సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వెంకటేశ్వర్లు

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 31:** మట్టెవాడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా ఎన్.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ బాదితులు ఇచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి భాధితులకు తగురీతిలో న్యాయం చేయాలని సూచించారు.



## స్మార్ట్ సిటీ పనుల ప్రగతిపై సమీక్ష



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ఇంచార్జి జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రవీణ్యాలు ఆదేశించారు. శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా ఇరిగేషన్, విద్యుత్, కూడా, అధికారులు గుత్తేదారులతో వారు నగరంలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న పనులపై సమీక్షిచంఇ న్యాతతో సకాలంలో పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 948.55 కోట్ల రూపాయలతో 66 డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 27 పనులు పూర్తయ్యాని మిగిలిన వివిధ పురోగ దశలలో కొనసాగుతున్న 39 పనులలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, వడ్డెపల్లి బండ్ అభివృద్ధి పనులు, భద్రకాళి బండ్ జోన్ డీజోన్ ఈ పనుల పురోగతి 5 గ్రాండ్ ఎంట్రెన్స్, ఉర్సు గుట్ట బండ్ అభివృద్ధి, ఎఫ్ఎస్‌టిపి, ఎస్‌టిపిలు ట్రాన్స్ఫర్ స్టేషన్లు, ల్యాండ్రో మార్ట్‌లు, ఆర్‌వన్, నుండి ఆర్10 స్మార్ట్ సిటీ రోడ్లు, ఆర్ఈసీ నుండి కేయూ సీ రోడ్డు వరకు, ఊర చెరువు గోపాల్పూర్ నుండి ప్రెసిడెంట్ పాఠశాల వరకు అండర్ గ్రౌండ్ డక్ట్ పనులు, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన తదితర కొనసాగుతున్న అభివృద్ధి పనుల పోరగతిని కూలంకషంగా సమీక్షించి వేగవంతంగా పూర్తి అయ్యేలే సంబందిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, స్మార్ట్ సిటి పీఎంసీ ఆనంద్, ఓలేటి, సిటి ప్లానర్ వెంకన్న, సీహెచ్‌వో శ్రీనివాసరావు, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, కూడా ఈఈభీం రావు, బల్దియా కూడా, ఇరిగేషన్, విద్యుత్, పట్టణ ప్రణాళిక అధికారులు, వివిధ ఏజెన్సీల గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో పలు విభాగాలలో సీట్ల మంజూరు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** నేషనల్ మెడికల్ కౌన్సిల్‌చే మొట్టమొదటి సారిగా కాకతీయ మెడికల్ కాలేజీ, హన్మకొండలోని సూర్ స్పెషాలిటీ విభాగంలో(5) సీట్లు, డీఎం. నెఫ్రాలజీ అలాగే మొదటి సారిగా తెలంగాణ ప్రభుత్వం వైద్య కళాశాలలో యండి ఎమర్జెన్సీ విభాగంలో(5) సీట్లు మంజూరు చేశారు. ఇందుకు గాను ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు, డీయంఇ. రమేష్‌రెడ్డి, నేషనల్ మెడకల్ కౌన్సిల్ అధికారులకు కేయంసీ ప్రిన్సిపాల్ డా.మోహన్‌దాసు ఎంజిఎం హాస్పిటల్ సూపరిండెంట్ డా.వి. చంద్రశేఖర్, హాస్పిల్ అధికారులు, ప్రత్యేక అధికారులు కృతజ్ఞతలు చేశారు.

## 55వ డివిజన్ పర్యటించిన ఎమ్మెల్యే అరూరి



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 31:** గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారం గ్రామంలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఉడుముల బాలతో కలిసి భీమారంలో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న ఎస్.పి మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అననంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 55వ డివిజన్ గ్రేటర్ వరంగల్ లోనే అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని అన్నారు. గ్రామంలోని వలుస శివ అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా వారాకి మంజూరైన రూపాయలు ఒక లక్ష యాభై వేలు ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కును కార్పొటర్ జక్కుల రజత వెంకటేశ్వర్లుతో కలిసి అందజేశారు. గ్రామంలో మరణించిన పలు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి మరణించిన వ్యక్తులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు, ఎర్రగట్టు గుట్ట చైర్మన్ చింతల లక్ష్మణ్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షులు అటికం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి31 ప్రభాతవార్త :*

సర్వేంద్రియానాం నయనం ప్రధానమని 18సంవత్సరాలు పైబడిన వారందరు ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు శిబిర ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా కంటివెలుగు శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే సందర్శించి కంటి పరీక్షలకోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎంకేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. వైద్యుడు దేవుడితో సమానమని వైద్యవృత్తిలో పనిచేసే ప్రతీ ఒక్కరికి మానవత్వం, సామాజిక బాధ్యత ఉండాలని పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 18న ప్రారంభించబడి వంద పనిదినాలలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందని తెలిపారు. అంటే వంద రోజుల్లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేయాలని లక్ష్యంతో రెండవ విడత కంటి వెలుగు ప్రోగ్రాం తీసుకరావడం జరిగిందన్నారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరం ఉన్నవారికి కంటిపరీక్షలు చేసిన 30రోజులకు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సెలవు దినాలలో తప్ప ప్రతీ వర్కింగ్‌డేలో ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు కంటి వెలుగు క్యాంపు కొనసాగించబడుతుందని తెలిపారు. ప్రజలకు సమాచారం చేరే విధంగా విస్తృతస్థాయిలో పబ్లిసిటి చేయాలని సూచించారు. రోజుకు 200నుంచి 250మందికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వందరోజుల్లో తెలంగాణ ప్రజలందరికి కంటిపరీక్షలు నిర్వహించాలని గిన్నిస్‌బుక్ రికార్డ్ సాధించాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందన్నారు. మనందరం సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, సీఐ రాఘవేందర్, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జిల్లానాయకులు తోట సత్యం, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయం సూర్యాపేట రోడ్డులోని నెల్లుట్ల బైపాస్‌లో రోడ్డులో శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు బూరనర్సయ్యగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారుశృతి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అధ్యక్షత వహించగా బూరనర్సయ్యగౌడ్, బంగారు శృతి మాట్లాడుతూ దేశం నలుమూలలా భారతీయ జనతాపార్టీకి చెందిన కార్యాలయాలు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు, పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. నెల్లుట్ల బైపాస్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయానికి ప్రజలు, కార్యకర్తలు ఏ ఇబ్బందులు ఉన్నా రావచ్చని తెలియచేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ గ్రామంలోని ఇంటింటికి తెలిసేలా చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ముక్కెర తిరుపతిరెడ్డి, ఉడుగుల రమేష్, సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, పవన్‌శర్మ, పెద్దోజు జగదీష్, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగమేళ

*జనగామ టౌన్, మార్చి31 ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్‌బీ – కలెక్టర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1న సాఫ్ట్‌వేర్‌రంగంలో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం డీఐఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రాం కొరకు 2022/23 ఎంపీసీ/ఎంఈసీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 9గంటలకు ఏవీవీ జూనియర్ కాలేజ్, ఎస్‌వీఎస్ రోడ్, నియర్ జెమినీ టాకీస్ వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వరంగ, ప్రైవేటు కళాశాలలో 2022/23 ఎంపీసీ/ఎంఈసీలో 75శాతం ఓవరాల్‌గా 60శాతం మార్కులు మ్యాథమెటిక్స్‌లో పొందినవారు అర్హులన్నారు. అభ్యర్థులు తమ పదవ తరగతి సర్టిఫికెట్‌నకలు, ఇంటర్మీడియట్ 2023 వారు ఐతే ఫస్ట్ ఇయర్ సర్టిఫికెట్ నకలు, ఆధార్‌కార్డు నకలు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్‌తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. మరిన్ని పూర్తి వివరాలకు హెచ్‌సీఎల్ ప్రతినిధి సెల్‌ఫోన్ 7569177071 సంప్రదించాలని పేర్కొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్‌మాసం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని జిల్లా ట్రెజరీ అధికారి పి.నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఐడీఓసీలోని జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ముస్లిం ట్రెజరీ ఉద్యోగుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని, ఈ మాసంలో ముస్లిం సోదరులు అందరి క్షేమంకోసం భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారని ఆయన అన్నారు. ఏటీవో చంద్రకళ, ఎస్‌టీవో శ్రీనివాస్, ఆడిటర్లు రాజ్‌కుమార్, ఇబ్రహీం, ముజాహిద్ పాల్గొన్నారు.

## కీసర వాసుదేవరెడ్డికి పదవీవిరమణ శుభాకాంక్షలు

*చిల్పూర్, మార్చి31 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఇండియన్ బ్యాంకులో పనిచేసి అందరికి బ్యాంకులో అనునిత్యం పనిచేస్తూ అందరితో కలిసి మెలసి ఉంటు శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంశీ, రంజిత్‌రెడ్డి, మేనేజర్ సురేష్‌బాబు, సహాయ మేనేజర్ శివ, విశ్రుత్, రాజశ్రీ, కిరణ్, తోకల కరుణ, పోలెపల్లి రేణుక, షమ్మదేవి కనకతార, బత్తిని సుభాష్, హరీష్, విరాట్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే పరీక్షా సామాగ్రి పంపిణీ

*స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి31 ప్రభాతవార్త :*

మండలంలోని ఇప్పగూడెం గ్రామానికిచెందిన 1988–89బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన సామాగ్రిని శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రాన్ను పదవ తరగతి పరీక్షల దృష్ట్యా తాము చదువుకున్న పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు తమవంతు సహకారం అందించాలనే తపనతో పరీక్ష సామాగ్రి అందచేయడం జరిగిందన్నారు. ప్రతీ విద్యార్థి పరీక్షలను ధైర్యంగా రాయాలని బాగా చదివి టెన్ జీపీఎ సాధించాలని విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జక్కుల పరుశరాములు, చైర్మన్ వారాల రాజు, హెచ్‌ఎం రఘుజీ, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు యాతం రమేష్, సుజాత, కత్తులరాజు, రాములు, గొడిశాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రజావ్యతిరేక పోరాటాలు చేస్తున్నారనే రాహుల్ టార్గేట్


*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నందునే టార్గెట్‌చేశారని మాజీ మంత్రి, కాంగ్రెస్ జనగామ జిల్లా ఇన్‌చార్జి సంభాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశమంతా రాహుల్‌గాంధీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి బీజేపీ ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయించిందన్నారు. 2016లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై అకస్మాత్తుగా చర్యలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాని మోడీ అంబానీ ఆదానీలకు దేశ సంపద దోచిపెడుతుంటే కాపాడేందుకు పోరాటం చేస్తున్న రాహుల్‌పై కుట్రపూరితంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. సమావేశంలో మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, చెంచారపు బుచ్చిరెడ్డి, మేడ శ్రీనివాస్, పెద్దికృష్ణమూర్తి, జగదీశ్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్

*స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి31 ప్రభాతవార్త :*



మండలంలోని శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా గతంలో విధులు నిర్వహించిన కుర్ర చిరంజీవి లంచం తీసుకుంటు ఏసీబీకీ చిక్కడంతో ఆ కుర్చీ ఖాళీ అయ్యింది. ఈక్రమంలో పనులకు ఆటంకం కలుగకుండా ఇప్పగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న తిరునగరి శ్రీకాంత్‌కు శివునిపల్లి గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమిస్తూ పై అధికారులు ఉత్తర్వులుజారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా శివునిపల్లి గ్రామ ఎంపీటీసీ గుర్రం రాజు, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బూర్ల శంకర్ శ్రీకాంత్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతు అభివృద్ధి పనులలో భాగంగా పై అధికారుల సూచనల మేరకు నడుచుకుంటానని, గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.

# నూతన పాలధర పట్టిక ఆవిష్కరించిన కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య పాడిరైతులకు పాలరేటును గణనీయంగా పెంచడం జరిగిందని జనగామ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జి.ధనరాజు తెలిపారు. విజయ పాడిరైతులకు ఏప్రిల్ 1వ తేదీనుంచి పాలరేటు అందుబాటులో ఉంటుందని, ఈసందర్భంగా కొత్తపాల రేటు పట్టికను జనగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆవుపాలకు వెన్న శాతం 3కు లీటర్‌కు 40.25, గరిష్టంగా 4.9కు 46.90, గేదెపాలకు లీటర్‌కు 5వెన్న శాతం వస్తే రూ.40.05, గరిష్ఠంగా రూ.80.10చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇవేకాకుండా విజయ డైరీ నుంచి కళ్యాణ లక్ష్మీ కింద 5వేలు, వైకుంఠ ధామం కింద 5వేలు సబ్సిడీ రూపేణ దాన, గడ్డివిత్తనాలు, ఖనిజాల లవణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటినుంచి పాడి రైతులకు నేరుగా వారి ఖాతాల్లోకి మొబైల్‌యాప్ ద్వారా పాల బిల్లులు చెల్లించబడుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనగామ పాల ఉత్పత్తిదారుల అధ్యక్షులు జనగామ సోమిరెడ్డి, మేనేజర్ శివప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ హరికృష్ణ, బీఎంసీల ఇన్‌చార్జి లింగారెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# నాటి పాలకులే చెన్నారావుపేట అభివృద్ధిని అడ్డుకున్నారు

**-మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా**

**-ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పెద్ది**



చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ఇందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పది గ్రామాలను కలుపుకొని ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ నేతలు అభివృద్ధి పనులకు టెండర్లు వేసి పనులు చేయలేదన్నారు. అలాంటి వారు నేడు అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మండలం ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూరంగా ఉందన్నారు. అభివృద్ధిపై విమర్శలు చేసే ప్రతిపక్ష పార్టీల నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తాను ఎల్లప్పుడు ఇచ్చిన మాటకే కట్టుబడి ఉంటానన్నారు. చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన విస్తరిస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలోనే చెన్నారావుపేట మండలంలో అత్యధికంగా సీసీ రోడ్లు మంజూరి అయ్యాయన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తామన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. నాడు వేసవి కాలం రాక ముందే బీడు భూములు కరువు పరిస్థితులు వచ్చేవన్నారు. అలాంటిది ప్రస్తుతం గ్రామాల్లో సాగు జలాలు, పాడి పంటలతో కళ కళలాడుతున్నాయన్నారు. అంతేగాక ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు తిప్పికొట్టి అభివృద్ధిపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఇందుకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ఉంటే నర్సంపేట నియోజకవర్గంలో గులాబి జెండా రెప రెపలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్, సొసైటి చైర్మన్లు ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు బాల్నె వెంకన్న జున్నుతుల రాంరెడ్డి, కేతిరి వీరారెడ్డి, బోడ బద్దునాయక్, తొగరు చెన్నారెడ్డి, కంది కృష్ణచైతన్య తదితరులు ఉన్నారు.

# జిల్లాలోనే మొదటి స్థానంలో ఖానాపురం సహకార సంఘం



ఖానాపురం, మార్చి 31, ప్రభాతవార్త

దాన్యం కొనుగోలులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఖానాపురం సహకార సంఘం మొదటి స్థానంలో ఉందని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం 64వ మహాజన సభా సమావేశాన్ని చైర్మన్ రామస్వామినాయక్ అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా సీఈవో అంజనేయులు సహకార సంఘానికి సంబందించిన గ్రామాలు, ఖర్చుల గురించి వివరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అనుకున్న సమయం కంటే ముందుగానే ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని అన్నారు. నిరంతరం రైతు శ్రేయస్సు కోసమే పాటుపడుతానని సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో నూతన గోదాం మంజూరి అయిందని త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. అసైన్డ్ భూములకు కూడా క్రాప్‌లోన్ అందించడానికి మంత్రుల దృష్టికి తీసుకోవడం జరిగిందని వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చేస్తామని మంత్రులు హామి ఇచ్చినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, వైస్ ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డి, రైతుబందు మండల కన్వీనర్ వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సర్పంచ్‌లు కవిత రవి, వల్లెపు సోమయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు, సిబ్బంది రాజు, వెంకటేశ్వర్లు, వినయ్, భీమయ్య, కొమురయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి31 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐసీడీఎస్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకపక్షం వారోత్సవాల్లో భాగంగా స్థానిక బాలికల హైస్కూల్ అంగన్‌వాడీ టీచర్ గాదె సునీత అధ్యక్షతన చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యత వాటిలోని పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల మానవ శరీరంలో ఏర్పడే అనేక జబ్బులు రాకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చని తెలిపారు. తద్వారా మానవుడు బీపీ, షుగర్ వంటి వ్యాధులు రాకుండా చూసుకునేందుకు తప్పనిసరిగా చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని మనం తినే ఆహారంలో చేర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రొటీన్స్, విటమిన్స్, హైడ్రాయిడ్ పీచుపదార్థాలు ఐరన్‌తో కూడిన ఆహారాన్ని అందించడం వల్ల మన పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ ఆహారం అలవాట్లు పిల్లలకు తప్పనిసరిగా నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గన్ను నరసింహులు, వార్డుసభ్యురాలు గట్టు వాని వెంకటస్వామి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంధ్య, హైస్కూల్ హెచ్ఎం, యుపీఎస్ స్కూల్ హెచ్ఎం, గర్భిణీలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదానికి కారణమైన ఇద్దరి నిందితుల అరెస్ట్

రఘునాథపల్లి, మార్చి31 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదానికి కారణమైన ఇద్దరునిందితులను శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు జనగామ రూరల్ సీఐ ఆర్.సంతోష్ తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరిని రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా సీఐ సంతోష్, ఎస్ఐ వీరేందర్ సంఘటన వివరాలు వెల్లడించారు. మండలకేంద్రానికిచెందిన ఒడ్డసునీల్‌రెడ్డి జూలై 7, 2022న జనగామ జిల్లా కోర్టులో పని నిమిత్తం తన ఈ 50 ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి జనగామనుంచి రఘునాథపల్లికి వస్తున్న క్రమంలో మండలంలోని నిడిగొండ జెర్సీ పాలకేంద్రం వద్ద హైదరాబాద్ నుంచి హన్మకొండ వైపు వెళ్లుతున్న గుర్తుతెలియని కారు సునీల్‌రెడ్డి వాహనంను ఢీకొంది. ఈఘటనలో సునీల్ రెడ్డి తీవ్రగాయాలతో మృతిచెందాడని తెలిపారు. అప్పటినుంచి గుర్తుతెలియని వాహనంతోపాటు ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని డ్రైవర్‌కోసం పోలీసులు గాలిస్తుండగా గురువారం టాస్క్‌ఫోర్స్ సహకారంతో రోడ్డు ప్రమాదం చేసి సునీల్‌రెడ్డి మృతికి కారణమైన కారును గుర్తించడంతోపాటు కారు డ్రైవరన అజీజ్‌ఖాన్, రోడ్డు ప్రమాదం చేసిన విషయం తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వకుండా దాచిన మరో నిందితుడు అబ్బాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

# ఎంఎస్ఎఫ్ ఆద్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

భూపాలపల్లిరూరల్, మార్చి31, (ప్రభాతవార్త)

షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మహజన సోషలిస్టు పార్టీ ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంను చేపట్టారు. మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు మహజన సోషలిస్టు పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించగా ఈ కార్యక్రమంకు జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా మాదిగల ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణ చేపట్టి ఆందోళన, పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. అనేక ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయటం లేదని,



రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా కార్యక్రమంను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరం 100 రోజులలో వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి నేటివరకు అమలు చేయటం లేదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, బొల్లి బాబు, ఇంజపల్లి ప్రవీణ్, అంబాల అనిల్, కొయ్యల సత్యం, తుడిచర్ల దుర్గయ్య, రేనుకుంట్ల సంపత్, బట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి డాక్టర్‌కు సన్మానం

కోల్‌బెల్ట్, మార్చి31, (ప్రభాతవార్త)



భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి డాక్టర్ వెంకట్‌రెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ చేయగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ వెంకట్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఏరియా ఆగయ్య, రత్నం సమ్మిరెడ్డి, శంకర్‌రెడ్డి, నర్సింగరావు, కొండి కుమారస్వామి, ఆసుపత్రి ఉద్యోగులు రాజేందర్, రమణ, రమేష్, వామన్‌రావు, గీతాంజలి, శశి, రాణి, అజయ్, శ్రీనివాస్, ప్రకాష్, శిరీష, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ ద్వారా గుండెపోటును నివారించవచ్చు

భూపాలపల్లి, మార్చి31, (ప్రభాతవార్త)



ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్న వారిని సీపీఆర్ నిర్వహించటం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం ఇల్లందు క్లబ్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సిపిఆర్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ప్రమోద్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, చిట్యాల, రేగొండ జడ్పీటీసీలు సాగర్, విజయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లి సీఐగా రాంనర్సింహారెడ్డి

భూపాలపల్లి, మార్చి31, (ప్రభాతవార్త)



భూపాలపల్లి సీఐగా రాంనర్సింహారెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో భూపాలపల్లి సీఐగా పనిచేసిన రాజిరెడ్డిని ఖమ్మంరూరల్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా సోన్ సర్కిల్ నుండి బదిలీపై వచ్చిన రాంనర్సింహారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టగా పలువురు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల జిల్లా కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, మార్చి31, (ప్రభాతవార్త)





తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ శుక్రవారం ఎన్నికైంది. ఈ కార్యక్రమంకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బందుల రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా అంబాల సంపత్, కోశాధికారిగా కడపాక రవి, ఉపాధ్యక్షులుగా అజ్మీర దాకునాయక్, కటుకూరి మొగిలి, రైతు కిషోర్, సహాయ కార్యదర్శిగా గుర్రపు చందు, దాసారపు ప్రశాంత్, అంబాల రవీందర్, అధికార ప్రతినిధిగా రడపాక రమేష్, గౌరవ అధ్యక్షులుగా దొమ్మాటి రవీందర్, సలహాదారులుగా ఎర్రం సతీష్, చెరుకు సుధాకర్, తిక్క ప్రవీణ్, సభ్యులుగా శంకర్, సత్యనారాయణ, రాంబాబు ఎన్నికయ్యారు.

## బీజేపీ జిల్లా కార్యాలయం ప్రారంభం

భూపాలపల్లి, మార్చి31, (ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంను జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా వర్చువల్ పద్దతిలో శుక్రవారం ప్రారంభించారు. అంతకు ముందు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హాజరు కాగా భూపాలపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా బార్ కౌన్సిల్ నూతన కార్యవర్గం ఎన్నిక

భూపాలపల్లిరూరల్, మార్చి31, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఎన్నికల అధికారిగా శ్రావన్‌రావు వహించగా అధ్యక్షులుగా ఎదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పగడాల ఆనందరావు, సహాయ కార్యదర్శిగా కవిత, కోశాధికారిగా వెంకటస్వామి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్‌గా చిరంజీవి, లైబ్రరీగా ప్రియాంక, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా శ్రీనివాసచారి ఎన్నికయ్యారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

కోల్‌బెల్ట్, మార్చి31, (ప్రభాతవార్త)



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలకు ఏఐటియుసి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన కల్లెపల్లి కొమురయ్య, జాలిగపు సాంబయ్య కార్మిక కుటుంబాలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎండి ఆసీఫ్‌పాషా, ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, నవీన్‌కుమార్, బోగ రమేష్, రాయగట్టు, తిరుపతి, తిరుపతిరెడ్డి, బుద్దారపు రాయమల్లు, యాదగిరి, రాజురెడ్డి, టి శ్రీనివాస్, రమేష్, హసన్, రాజేందర్, ప్రభాకర్, చంద్రమౌళి, సతీష్‌కుమార్, సత్తి, రామన్న, బండారి రాజయ్య, మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గిరిజన ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్తీ రమేష్, అజ్మీర శంకర్‌నాయక్, రూప్‌సింగ్, రమేష్‌నాయక్, మోతీలాల్ నాయక్, అమ్మునాయక్, రవినాయక్, సురేష్‌నాయక్, కళ్యాణ్‌నాయక్, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్‌ను పరామర్శించిన గ్రంధాలయ చైర్మన్

భూపాలపల్లి, మార్చి31, (ప్రభాతవార్త)



భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఫాస్టర్ కనకరత్నంను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ పరామర్శించారు. హన్మకొండలోని విశ్వాస్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న సీఎస్ఐ చర్చి ఫాస్టర్ చైర్మన్ మహంకాల కనకరత్నంను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.

## ఉద్యోగ విరమణ ఉద్యోగికి సన్మానం

భూపాలపల్లి, మార్చి31, (ప్రభాతవార్త)

భూపాలపల్లి హెడ్ కానిస్టేబుల్ ఉచ్చిడి రాజు స్వచ్చంద పదవి విరమణ చేయగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన రాజు దంపతులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఏవో అయాజ్‌ఖాన్, సూపరెండెంట్ సోఫియాసుల్తానా, ఆర్ఐ బండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# రాహుల్‌గాంధీకి అండగా నిలుద్దాం



**మహబూబాబాద్, మార్చి31, ప్రభాతవార్త**

దేశంలో జరుగుతున్న కుంభకోణాలపై పార్లమెంట్‌లో కాంగ్రెస్‌పార్టీ నేత రాహుల్‌గాంధీ నిలదీస్తుంటే నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం సమాదానం చెప్పలేక రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ ఆదివాసీ జాతీయ వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఓబిసి కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తుందని, దేశాన్ని దోచుకునే వ్యక్తులను స్వేచ్ఛగా వదిలేసి ప్రజల కోసం పోరాడుతున్న వ్యక్తులపై కేసులు పెట్టడం నీచమైన చర్య అని అన్నారు. దేశప్రజలంతా మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఒకత్రాటిపైకి వచ్చి పోరాడాల్సిన సమయం అసన్నమైందని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మాజీ జెడ్పిటిసిలు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లుపద్మ, హెచ్.వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, గుగులోతు నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ నిర్ధారణ నేరం

**మహబూబాబాద్, మార్చి31, ప్రభాతవార్త**

గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్ష 1994చట్టం ప్రకారం ఆడైనా మగైనా చెప్పడం చట్టరిత్యా నేరం అని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అడ్వైజరీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ,పురుషులు సమానమేనని వారి మధ్య ఎటువంటి వివక్ష ఉండకూడదన్నారు. పురుషునికంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని ఈనాడు అన్ని రంగాల్లో స్త్రీలు పురుషులతో పోటీ పడుతున్నారని అన్నారు. కొన్నిసందర్భాల్లో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్దపడుతున్నాయని, తగ్గిపోతున్న స్త్రీల సంఖ్య ఆందోళన కలిగిస్తుందన్నారు. మహిళల పట్ల శారీరక, మానసిక దౌర్జన్యం, వరకట్న మరణాలు, ఆత్మహత్యలకు ప్రేరేపించడం, మానభంగాలు, వైద్యపరమైన నిరాధారమైనవని ఆడ శివువులను పుట్టానివ్వాలని అన్నారు. పిసిఎన్‌డిటి చట్టంపై అందరికి అవగాహన కల్పించడాలని కోరారు. ఈ సమావేశంలో ఉప వైద్యాధికారి ఉమాగౌరీ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష, వైద్యులు మురళీధర్, నాగవాని, జగదీశ్వర్, ఇంచార్జ్ డిప్యూటి డెమో కెవి రాజు, హెఈ మహేందర్‌రెడ్డి, ఎన్‌జివో ప్రతినిధి వెంకటేష్, డిపిఎం రుక్ముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్‌తో మారనున్న గ్రామాల రూపురేఖలు



**చిన్నగూడూరు, మార్చి31, ప్రభాతవార్త**

కేంద్రప్రభుత్వం స్వచ్ఛభారత్‌మిషన్ గ్రామీణ ఫేజ్-2 ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చడం కోసం పూర్తిస్థాయిలో కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతుందని ఎంపిపి వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి అన్నారు. సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, మహిళసంఘం, ఆశ, అంగన్వాడీ, ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు శిక్షణ ఇచ్చి అందులో ప్రతి గ్రామం నుండి నలుగురిని ఎంపిక చేసి వారికి మూడురోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో శుక్రవారం మండలంలోని జయ్యారం గ్రామ రైతువేధికలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్వచ్ఛభారత్‌మిషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిడివో శ్యాంసుందర్, మండల పంచాయతీ అధికారి కిన్నెర యాకయ్య, గ్రామపంచాయతీ కార్యర్థులు, ఎంపియం, ఎపివో, అంగన్వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



**మహబూబాబాద్,నెహ్రూసెంటర్, మార్చి31, ప్రభాతవార్త**

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ పీరయ్యమాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక నెహ్రూసెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రప్రభుత్వం గత ఎన్నికల్లో గెలిస్తే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మాదగిలను మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు అబ్బూరి వినోద్‌రెడ్డి, ఎండి రజియా, కత్తుల రేణుక, చాగంటి రమేష్, పొలెపాక ప్రవీణ్, అరుణ, శ్రీను, బిక్షపతి, గంట శ్రీను, వెంకటేశ్వర్లు, యాకయ్య, ప్రేమ్‌సాగర్, రవి, సంజీవ, యుగేందర్, రామరాజు, పద్మ, లక్ష్మి, సరిత, రేణుక, కవిత, చంద్రకళ పాల్గొన్నారు.

## సత్యాగ్రహ సంకల్ప దీక్షలో బలరాం బెల్లయ్య



**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వంను రద్దుచెయ్యడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి,ఎస్టీ,ఎస్సీ ,మహిళా కాంగ్రెస్ ,కిసాన్ సెల్,యూత్‌కాంగ్రెస్ ,ఎన్‌ఎస్‌యుఐ,అనుబంద సంఘాల అద్వర్యంలో బిజెపి కేంద్రప్రభుత్వ అప్రజాస్వామిక విదానాలకు వ్యతిరేకంగా చేపటిన సంకల్ప యాత్రదీక్షలో కేంద్రమాజీమంత్రి బలరాం నాయక్, ఏఐసిసి అదివాసీ కాంగ్రెస్ పార్టీ వైస్ చెర్మన్ డాక్టర్ తేజావత్ బెలయ్య నాయక్ దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్షలో ఇంకా ఓబిసి సెల్ జిల్లాఅద్యక్షుడు మేకలవీరన్న,మాజీ జడ్పీ టిసిలు జిల్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు ,హెచ్ వెంటేశ్వర్లు ,ఎంపిటిసిల రాష్ట్ర పోరంల కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, యస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్‌నాయక్, జిన్నారెడ్డి వెంటేశ్వర్లు, జిల్లా మహిళాఅద్యక్షురాలు రాధ,ఎస్టీసెల్ జిల్లా అద్యక్షుడు ప్రసాద్ నాయక్ పూర్ణచందర్, అరుణ్‌నాయక్,సత్యనారాయణ, వెంట్రాంపురం సర్పంచ్ రామునాయక్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ భవిష్యత్తుకు బాట వేస్తుంది



**మహబూబాబాద్,నెహ్రూసెంటర్, మార్చి31,ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి విద్యార్ధి క్రమశిక్షణతో ఉన్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందని వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 9వవార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను సమాజాన్ని గౌరవించినప్పుడే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చెరగలరని ఆ విధంగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు కోట కనకయ్య, విద్యాకమిటీ చైర్మన్ వీరన్ననాయక్, ఉపాద్యాయులు వీరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**కురవి, మార్చి31, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 2,3వ తేదీలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకేంద్రంలో తలపెట్టిన ఐఎఫ్‌టియు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.కె మదార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాదం విధ్వేషం కట్టలుతెంచుకొని ప్రజలపై స్వైరవిహారం చేస్తుందని ధ్వజమెత్తారు. అధిక ధరలకు అంతులేకుండా పోయిందని, కొనుగోలు శక్తి క్షీణించి జీవన ప్రమాణాలు మరింతగా దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో తలపెట్టిన రాష్ట్రమహాసభలో పెంకు కార్మికులతోపాటుగా ఇతర రంగాల కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు బి.లింగ్యా, కోశాధికారి సావడి దుర్గాప్రసాద్, దేశలంక ఏకాంబరం, ఉప్పలయ్య, రెడ్డి, మోహన్, చిన్నారావు, పరుశురాం, వీరన్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చిన్నగూడూరు, మార్చి31, ప్రభాతవార్త**

మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు తాళ్ల తేజోన్నతరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పెరు తీసుకరావాలని తెలిపారు. విద్యార్థులు స్నేహబావంతో కలసిమెలసి మెలగాలని, ఉన్నతశిఖరాలను అదిరోహించే విధంగా నిరంతరం కృషిచేయాలన్నారు. ఏప్రిల్ 3వ తేదీన జరిగే పది పరీక్షల్లో 100శాతం జీపిఏ సాదించి పాఠశాలకు పెరు నిలబెట్టాలన్నారు. అనంతరం స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సోసైటి ఆధ్వర్యంలో పదొవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిళ్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, ఉపాద్యాయులు రాచకొండ ఉపేందర్, మురళి, రామోహన్‌రెడ్డి, మధు, నవీన్, కిషన్, రత్తు, రహిమున్నీసా, పిఈటి అవారి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కైలాస భవన భూమిని కాపాడాలి

**కురవి, మార్చి31, ప్రభాతవార్త**



కురవిలో ఉన్న కైలాసభూమి అన్యాక్రాంతం అవుతుందని వెంటనే సర్వే నిర్వహించి భూమిని కాపాడాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆలయ భూముల పరిరక్షణలో ఈవో నిర్వహించిన పాత్ర అభినందనీయం అన్నారు. అదేవిధంగా కైలాస భవనం స్థలాన్ని కూడా పరిరక్షించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈనెల 5న హన్మకొండలో జరిగే సిపిఐ ప్రజాపోరుయాత్ర ముగింపు సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, కన్నె వెంకన్న, నాగేశ్వర్‌రావు, బొల్లం విజయ్ పాల్గొన్నారు.

# అబద్దాలు ఆడటంతో కేసిఆర్ దిట్ట : బిఎస్‌పి

నెల్లికుదురు, మార్చి 31, ప్రభాతవార్త



మాయమాటలు చెప్పడంతోపాటు అబద్దాలు ఆడటంతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ చాణిక్యునిలాంటి వారని బిఎస్‌పి జిల్లా ఇంచార్జీ దార్ల శివరాజ్ అన్నారు. శుక్రవారం బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ తండానిద్ర హామీలు ఇచ్చి అమలు చేయకుండా వదిలేసిన హానుమాన్‌తండలోని ఇంటిని, తండాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తండా నిద్రలో తండావాసులకు అనేక హామీలను ఇచ్చాడని, 2వ సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. కనీసం తండాలో ప్రభుత్వ పాఠశాల,ప్రైమరి హెల్తు సెంటర్, సిసిరోడ్లు కూడ లేవన్నారు. ఇదిఇలా ఉంటే తండాను ఇప్పటిమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు సందర్శించి తండాలో తండా నిద్రచేసి తండాను దత్తత తీసుకుంటామని చెప్పినా ఇంతవరకు తండాలో మాత్రం అభివృద్ది శూన్యం అన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తండా అభివృద్దికి కృషిచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చిరుదాన్యాలతో ఆరోగ్యానికి మేలు

నెల్లికుదురు, మార్చి 31, ప్రభాతవార్త



అనేక పోషకాలు కలిగిన చిరుదాన్యాలు గర్బీనీలు, బాలింతలు, చిన్నారులకు ఇలా ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని స్దానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మేచరాజుపెల్లి గ్రామంలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్బిణీ మహిళలు, బాలింతలకు చిరుదాన్యాలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.....పోషకాలు కలిగిన చిరుదాన్యాల వివరాలు,ఉపయోగం గురించి వివరించారు.అనంతరం అక్షరాభ్యాసంతోపాటు అన్నప్రాస వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సతీష్,అంగన్‌వాడీ టీచర్లు అర్ సరోజన, లీలవతి,సునిత, అనిత, జి సునిత,ఎండి మహాబూబి,ఎఎన్ఎం రజిత,ఆశ శోభ, అంగన్‌వాడీ హెల్పర్స్ ఎల్లమ్మ, రాజమణి, యాకమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శా

నెల్లికుదురు, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామ వార్డు సభ్యులు తోట యాకయ్య అత్తమ్మ జలక పద్మ ఇటీవల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో, మహాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ మృతురాలు స్వగృహానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళ్ళుర్పించి శుక్రవారం ఆర్దిక సహయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మండల నాయకులు ప్రభాకర్, యాకుబ్ రెడ్డి, వీరారెడ్డి,ఎల్లారెడ్డి,రమేష్,రవి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ ర్యాలీని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్, మార్చి 31 ప్రభాతవార

ప్రజలపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్లకు రాయితీలిస్తున్న మోడి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈనెల 5న ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలని, మోడి సర్కార్‌ను గద్దెదించితేనే దేశానికి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్మిక కర్షక ప్రజావ్యతిరే విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. 5న ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, నాయకులు పండు, మంగారెడ్డి , సైదులు,

## మెను ప్రకారం పోషక ఆహారం అందించాలి

నర్సింహులపేట, మార్చి 31, ప్రభాతవార్త



అంగన్‌వాడీ సెంటర్లలలో అందించే పోషక ఆహారాన్ని ప్రతిరోజు మెను ప్రకారం అందించాలని ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు రవి నాయక్,సర్పంచ్ మదారి అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింగపురం బంజరలో ఏర్పాటు చేసిన మహిళా,శిశు మాస పోషక మహోత్సవ సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎం రజిత,అంగన్‌వాడీ సిబ్బంది మాలతీ,శాంత, పద్మ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## అంగడి వేలం పాట రూ.13లక్షల 66వేలు

నర్సింహులపేట, మార్చి 31, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వారంతపు సంతకు శుక్రవారం స్ధానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించగా, మండల కేంద్రానికి చెందినభూక్య విజయ్‌కు రూ.13లక్షల 66వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల రజితారెడ్డి,ఎంపిఓ సోంమ్లా నాయక్, ఉప సర్పంచ్ కర్ల నాగన్న, వార్డు సభ్యులు మదార్, ఉప్పలయ్య, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణనువినియోగించుకోవాలి

తొర్రూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త




మహిళలు కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా ఎదగాలని బాలవికాస్ మేనేజర్ వై.రమ అన్నారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని బాలవికాస సేవాసంస్థ కార్యాలయంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్‌లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కుట్టుమిషన్ శిక్షణలో మహిళలు నైపుణ్యాన్ని పెంచుకుంటారని, వివిధ రకాల డిజైన్‌లలో దుస్తులు కుట్టేనేర్పు సాదిస్తారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందని దీంతో మహిళలు పురోభివృద్ధి సాదించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్‌లు సరళ, కుట్టుమిషన్ శిక్షణ ట్రైనర్ షాహిన తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## 10వ తరగతి పరీక్షలు విద్యార్థికి తొలి కామన్‌పరీక్ష

తొర్రూరు రూరల్, మార్చి31, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి ఈ విద్యాసంవత్సరం చదివిందే కాదు త్వరలో వ్రాసే పది పరీక్షలు జాగ్రత్తగా వ్రాసినప్పుడే భవిష్యత్తు బాగుంటుందని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారిమడూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు పది పరీక్షల సామాగ్రిని హసన్‌పర్తి మండలం లయన్స్‌క్లబ్ ప్రతినిధి డాక్టర్ రంజిత్ సహకారంతో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతిభలో ఎవరికి తీసపోరని వారి విద్యాభివృద్ధికి చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు కె.రఘునందన్‌రావు, సురేష్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాధారపు వేణుగోపాల్, ప్రధానకార్యదర్శి నాళ్ల కృష్ణమూర్తి ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మహాత్మజ్యోతిరావుపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో...**

డివిజన్ కేంద్రంలోని మహాత్మజ్యోతిరావుపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఎంబిసి సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతికుమార్ ఆధ్వర్యంలో పదొవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, ఏటీపీ శంకర్, వార్డెన్ శ్రీనివాస్, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

తొర్రూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త



ప్రపంచ మేధావి, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని ఎంపిటిసిల ఫొరం జిల్లా అధ్యక్షుడు మండలంలోని అమ్మాపురం ఎంపిటిసి డోనుక ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురంగ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ వర్ధంతి, జయంతిల సందర్భంగా పాలకులు ఎన్నో వాగ్దానాలు ఇచ్చి వాటి అమలును దాటవేస్తున్నారని అంబేద్కర్ ఆశయసాధన కోసం పనిచేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకప్రభుత్వాలు అంబేద్కర్‌ను గుర్తించి కరెన్సీనోట్లపై ఫొటోను ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, కొమురయ్య, యాకయ్య, గందం వెంకటేష్, బొల్లం రాములు, డొనుక రాములు, సోమయ్య, సంపత్, కోటగిరి ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీ స్టాల్‌లో టి తాగిన మంత్రి

మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర గిరిజన సంక్షేమ, శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తన సింప్లిసిటీని మరోమారు ప్రదర్శించారు. తన పర్యటనలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న టీ స్టాల్‌లో టీ తాగి అందరిని ఆశ్చర్య పరిచారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. మంత్రి సత్యవతిరాథోడ్ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో ఆగిన మంత్రి రోడ్డు పక్కన ఉన్న చిరువ్యాపారులను కలిసి మాట్లాడారు. మంత్రి బయ్యారంలో ఆగడంతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆమెను గజమాలతో, శాలువాతో సత్కరించి బాణాసంచా పేల్చారు. బయ్యారం మండలానికి రెండు బిటి రోడ్లతో పాటు రెండు వంతెనల నిర్మాణాలకు మంత్రి తన ప్రత్యేక నిధుల నుండి మంజూరు ఇచ్చిన నేపథ్యంలో మండల బిఆర్ఎస్ శ్రేణులు తమ ఆనందాన్ని ఇలా ప్రదర్శించారు. బయ్యారం అభివృద్ధి పట్ల మంత్రి చూపుతున్న ప్రత్యేక చొరవకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో మంత్రి రోడ్డు పక్కన ఉన్న టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ తాగుతూ అక్కడి ప్రజాప్రతినిధులు, నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. మంత్రి వెంట జెడ్పీ చైర్మన్ అంగోతు బిందు, స్థానిక పిఎసిఎస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## బిజెపి జిల్లా కార్యాయ భవన ప్రారంభోత్సవం

మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రతినిధి



మహబూబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన బిజెపి జిల్లా కార్యాలయ భవనాన్ని మాజీ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, మాజీ మంత్రి రవీందర్‌నాయక్‌లు శు క్రవారం ప్రారంభించారు. పురోహితుల వేదమంత్రాల మధ్య సాంప్రదాయ రీతిలో భవనసముదాయ ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రారంభోత్సవ వేడుకలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్‌రావు, రాష్ట్రకమిటీ సభ్యుడు రాచకొండ కొమురయ్య, జిల్లా కార్యదర్శులు వల్లబు వెంకన్న, చెల్పూరి వెంకన్న, చీకటి మహేష్‌లతో పాటు మేరెడ్డి సురేందర్, పాపారావు, శ్యాంసుందర్, రాంబాబు, సతీష్, మదన్‌నాయక్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో మళ్లీ గులాబీ జెండానే ఎగరాలి

**ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే శంకరన్న**

గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త



మానుకోట అసెంబ్లీ నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండానే ఎగరాలని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ వచ్చే విధంగా బిఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కోరారు. మండలంలోని తీగలవేణి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, నియోజకవర్గంలో మీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి తిరిగి వివరించాల్సిన భాధ్యత పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులపై ఉందన్నారు. రా ష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ప్రభుత్వంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని, చేసిన పనులు చెప్పుకొని ఓట్లడిగే హక్కు బిఆర్ఎస్‌కే ఉందని అన్నారు. రాష్ట్రంలో 3756 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. కేంద్రం పట్టించుకోకున్నా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, పోడు భూములకు హక్కుపత్రాల జారీ గురించి పట్టించుకొని వాటిని అమలు చేసిన మహానుభావుడు కేసిఆర్ అన్నారు. మండలంలో 4732 మంది గిరిజన రైతులు పోడు భూములకు హక్కు పత్రాల కోసం క్లైయిములు సమర్పించగా 3302 మందికి క్లియర్ చేయడం జరిగిందని, మిగిలిన వారి విశయంలో కూడా పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజనేతర రైతులు కూడా 2 వేల మంది క్లైయిలు ఇచ్చారని వాటికి కూడా హక్కు ప త్రాలు జారీ చేసే దిశగా కసరత్తు చేపడతామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళన సభకు పార్టీ శ్రేణులను తక్కువ సంఖ్యలో సమీకరించడం పట్ల ఎమ్మెల్యే ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత భాధ్యులపై వ్యంగ్యాస్త్రాలు వదిలారు. పెద్ద సంఖ్యలో సభలో ఉంటారని వస్తే చివరికి నిరాశ మిగిల్చారంటూ తన భాషలో అసహనం వ్యక్తం చేసారు. ఈ ఆత్మీయసభలో రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, వేముల వెంకన్నతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

గూడూరు, మార్చి 31, ప్రభాతవార్త



గూడూరు ఎస్ఐగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన రాణాప్రతాప్‌ను బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలిసిన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు చేపట్టే చర్యలకు తాము సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, సురేష్‌నాయక్, ఎల్లయ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో :** కేసముద్రం మార్కెట్ కమిటి చైర్మన్‌గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన నీలం సుహాసిని, కేసముద్రం రెగ్యులర్ ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన తిరుపతిలను బిఆర్ఎస్‌పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అన్నెపాక వెంకన్న, బీరు వెంకన్న, కొమ్ము రాహుల్, ఈసంపల్లి మల్లయ్య, మంద సాయిబాబా, పందుల సారయ్య, దండు శ్రీనివాస్, ఏలియా, ఆనంద్, అరుణ్‌కుమార్, భిక్షపతి, ప్రేమ్‌కుమార్, మదార్, యాకయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నల్లబెల్లి, మార్చి 31, ప్రభాతవార్త

ప్రభుత్వ కొలువులో ఏ శాఖలోనైనా పనిచేసినా ఉద్యోగికి ఒక చోటు నుండి మరొక చోటుకు బదిలీ అనేది తప్పని సరి అని మండలంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు స్థానిక సర్పంచ్ చీకటి ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్‌గా ఇంగ్లీషు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు చందు మాధురిరెడ్డి బదిలీపై హన్మకొండకు వెళ్లే క్రమంలో వీడ్కోల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు బ్రాన్‌బ్యాండ్, ఎలక్ట్రికల్ బెల్ మంజూరి బహూకరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని రాబోయే పదో తరగతి పరీక్షల్లో జీపిఏ 10/10 సాధించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మాధురి రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామికి గౌడ కులస్తుల జలాభిషేకం

చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కంఠమహేశ్వరస్వామికి శుక్రవారం జలాభిషేకం నిర్వహించారు. కంఠమహేశ్వర స్వామి, వనం మైసమ్మ, ఎల్లమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గుల్లపల్లి రమేష్, దొమ్మటి కార్తిక్, ప్రెసిడెంట్ గుల్లపల్లి విజేందర్, గుల్లపెల్లి మధు, గుల్లపల్లి స్వామి, రాజు, రాజేంద్రప్రసాద్, డ్రి కుమార్, మల్లేష్, స్వామి, మంద వినయ్, ప్రశాంత్, కత్తి రవి, ఆకుల వేణు, సుమన్, బన్ని దేవేందర్, పెద్ద ఎత్తున గౌడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పది పరీక్షా కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన

చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త

మండలంలోని పదవ తరగతి పరీక్షా సెంటర్లను మండల నోడల్ అధికారి సుజన్‌తేజ శుక్రవారం పరిశీలించారు. సోమవారం నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై మండలంలోని రెండు సెంటర్‌లు మోడల్ స్కూల్, చెన్నారావుపేట హైస్కూల్‌లను సందర్శించారు. మోడల్ స్కూల్ సెంటర్ నందు 200 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. అలాగే చెన్నారావుపేట హైస్కూల్ సెంటర్ యందు 139 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఈ సెంటర్‌లలో ఏర్పాట్లు ఫర్నీచర్, డ్యూల్ డెస్క్లు, త్రాగునీటి వసతి, టాయిలెట్స్, కరెంట్, ఫ్యాన్స్, లైట్స్, రూములు, సీసీ కెమెరాలు, ఓఎంఆర్ స్టిక్కర్స్ కంపౌండ్‌వాల్ తదితర అంశాలపు క్షున్నంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు ప్రసన్నలక్ష్మి, రజిని, ఆఫీసు సిబ్బంది, స్వర్ణలత, సిఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు

నల్లబెల్లి, మార్చి 31, ప్రభాతవార్త

పదిహేడు సంవత్సరాల బాలిక రాత్రి వేళ ఇంట్లో ఉండి ఉదయం కుటుంబ సభ్యులు లేచిన సమయంలో అదృశ్యమైన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ముదురుకోల రాజేందర్ కూతురు రాజమణి గురువారం రాత్రి రోజు వారి పద్ధతిలో భాగంగా వృత్తి రిత్య కిరాణం షాపు నిర్వహించి కుటుంబ సభ్యులతో సైతం రాత్రి వేళ నిద్రించింది. ఈ నేపథ్యంలో వేకువ జామున కుటుంబ సభ్యులు లెచిన సమయంలో ఆ బాలిక కనిపించక పోవడంతో బాలిక కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వాళ్లను మందు మిత్రుల వద్ద వాకాబు చేసినా అనంతరం స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాలిక సోదరుడు దిలీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన శంకరంతండా ఉపసర్పంచ్

చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలోని శంకరం తండ గ్రామ ఉపసర్పంచ్ భూక్య శోభన్ శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ శోభన్ ఉప సర్పంచ్‌గా గెలుపొందారు. ఈ మేరకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఇతనితో పాటే శంకరంతండాకు, లింగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బానోతు బిచ్యా, బానోతు రాజ్యు, భద్రు, శివరామ్‌తో పాటు మరికొంత మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## మల్లంపల్లి గ్రామపంచాయతీకి రాష్ట్రసాయి అవార్డు

### మంత్రులు కేటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్, కార్యదర్శి

**ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపికైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్శిటీ ఆడిటోరియంలో శుక్రవారం మున్సిపల్ మరియు ఐటి శాఖ మ ంత్రి కెటిఆర్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజు అవార్డు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు డిపిఓ వెంకయ్యలు పాల్గొన్నారు.



## ఆధార్ కార్డు అప్ డేట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేయించుకోవాలి

### మారిన దరఖాస్తు విధానం
### యుఐడిఏఐ మార్గదర్శకాలు జారీ
### ములుగు జిల్లా ఈడీఎం సామాజి దేవేందర్



**ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకోవాలని ములుగు జిల్లా ఈడీఎం దేవేందర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉండాలని నిబంధన పెట్టాయని ఆయన అన్నారు. ఆధార్ కార్డు ఉంటేనే లబ్దిదారులకు సంక్షేమ పథకాల మంజూరు భూముల రిజిస్ట్రేషన్, బ్యాంక్ పాసు బుక్, ఉపాధిహామీ పనులు చేయాలన్నా ఆధార్‌కార్డు ఉండాల్సిందేనని, విద్యార్థులపై చదువులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రానికి, స్కాలర్ షిప్‌కు రైతులు పండించిన వివిధ రకాల పంటలను అమ్ముకునేందుకు ఆధార్ కార్డు తప్పనిసరిగా మారిందని పేర్కొన్నారు. అలాగే బ్యాంకు రుణాలు మంజూరుకు ఆధార్ అనుసంధానం చేస్తుందని, ఆధార కార్డులో సవరణలతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో వీటిలో సవరణలు సులభంగా చేసుకునే వీలుండేదని, మోసాలను అరికట్టడంలో భాగంగా ఇప్పుడు వారికి కావాలసిన ధృవపత్రాలు, వయస్సును బట్టి కేటగిరీల వారీగా సమర్పించే పత్రాలలో మార్పులు చేస్తూ ఇటీవల యుఐడిఏఐ నిర్ణయం తీసుకుందని అన్నారు. సవరణలో సరికొత్త మార్పులు చేస్తూ దరఖాస్తు విధానాన్ని మార్చిందని ఆయన వివరించారు.

**పదేళ్లకోసారి ఆధార్‌లో అడ్రస్ అప్‌డేట్...**

ఆధార్ కార్డును పదేళ్లకోసారి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందని, అడ్రస్ స్థానికతను నిర్ధారించుకుంటూ నమోదు చేసుకోవాలని ఈడీఎం తెలిపారు. అందుకు కావాల్సిన చిరునామా ధృవీకరణను జతచేయాలని, ఇంతకు ముందు గెజిటెడ్ అధికారి సంతకంతో పేరు, తండ్రి పేరు, చిరునామా పుట్టిన తేదీ మార్పు చేసుకునే అవకాశం ఉండేదని ఆయన అన్నారు. ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్ జారీ చేసే గుర్తింపు పత్రాన్ని చూపాలని, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ పోర్టు, బ్యాంక్ పాస్‌బుక్, రేషన్ కార్డులో సరైన చిరునామా ఉంటే వాటితో సరిచేసుకోవచ్చని ఆయన తెలిపారు. నీటి పన్ను, విద్యుత్, టెలిఫోన్ బిల్లు, గ్యాస్ కనెక్షన్ ధృవపత్రాలు వినియోగించుకోవచ్చనని పేర్కొన్నారు.

**ఆధార్ కార్డులో పేరులో మార్పులు చేయాలంటే...**

ఆధార్ కార్డులో పేరులో మార్పు చేయాలంటే తప్పనిసరిగా ఫొటో ఉన్న ధృవీకరణ పత్రం సమర్పించాలని ఆయన సూచించారు. పదో తరగతి మెమో, పాన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్టు, ఉపాధిహామీ జాబ్ కార్డు, సదరం సర్టిఫికెట్‌లతో ఏదో ఒకటి జతపరచాలని తెలిపారు. ఉద్యోగులు వారి గుర్తింపు కార్డు, వివాహితులైతే వివాహ ధృవపత్రం, తహసీల్దార్ చే జారీచేసే కుల ధృవీకరణ పత్రం సమర్పించవచ్చని తెలిపారు.

**మూడు కేటగిరీలుగా విభజన...**

ఆధార్ కార్డులో సవరణలు చేసుకునే వారిని వయస్సును బట్టి మూడు కేటగిరీలుగా విభజించారని ఈడీఎం దేవేందర్ తెలిపారు. గతంలో ఈ విభజన ఉండేది కాదని, రెండు రకాల దరఖాస్తు పత్రాలు ఉండేవిని, తాజాగా ఐదేళ్లలోపు చిన్నారులను మొదటి, ఐదు నుంచి 18 ఏళ్లలోపు వారిని రెండో కేటగిరీగా, 18 ఏళ్ల పై బడిని వారిని మూడో కేటగిరీగా చేశారని, వీరికి మూడు రకాల దరఖాస్తు పత్రాలను పెట్టారని ఆయన పేర్కొన్నారు.

**బర్త్ డే డేటా మార్పు కోసం...**

గతంలో పుట్టిన తేదీని మార్చుకునేందుకు నమూనా పత్రాన్ని భర్తీచేసి గెజిటెడ్ అధికారులతో సంతకం చేస్తే సరిపోయేదని అన్నారు. పాన్ కార్డులో ఉన్న పుట్టిన తేదీని అధికారికంగా ధృవీకరించుకునేందుకు వీలు ఉండేదని, చిన్నారులకైతే తప్పనిసరిగా మున్సిపల్ లేదా గ్రామపంచాయతీ నుంచి జారీ చేసిన బర్త్ డే సర్టిఫికెట్ సమర్పించాలని, ఇది కూడా ఒక్కసారి మాత్రమే సవరించుకోవాలని ఈడీఎం తెలిపారు. రెండోసారి మార్పుకోసం ఢిల్లీలోని కార్యాలయానికి వెళ్లి తగిన వివరణ ఇస్తూ ధృవపత్రాలను సమర్పించాలని ఆయన పేర్కొన్నారు.

**జెండర్ తప్పుగా నమోదైతే...**

ఆధార్ కార్డులో జెండర్ (లింగం) తప్పుగా నమోదైతే ఒకసారి మాత్రమే మార్చుకునే వీలందని తెలిపారు. ఇందుకు తప్పనిసరిగా అర్హతగల గుర్తింపు పత్రాన్ని జతచేయాలని, మరోసారి తప్పును సవరించుకోవాలంటే ప్రధాన కార్యాలయానికి వెళ్లాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

**నిబంధనలు పాటించాలి...**

ఆధార్ కార్డు అప్ డేట్‌లో పేరుతో చేసే మార్పుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు తాజాగా యుఐడిఏఐ జారీచేసిన ఆదేశాలను ఆధార్ కేంద్రాల వారు పాటించాలని ఈడీఎం దేవేందర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రజలు సరైన ధృవపత్రాలు తీసుకొని అప్ డేట్ చేసుకోవాలని, ఇది ఒకసారి మాత్రమే చేసుకోవచ్చునని అన్నారు. గతంలో మాదిరిగా మళ్లీ మళ్లీ మార్చుకునే వీలు లేదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఆయన తెలిపారు.

## రైటప్: మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

### పంటనష్ట నివేదికలను పక్కాగా రూపొందించాలి
### జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త :**

పంటనష్ట నివేదికలను పక్కాగా రూపొందించాలని, మూడురోజుల్లో తప్పనిసరిగా నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో పంటనష్ట నివేదికలను రూపొందించడంలో అదనపు కలెక్టర్‌తో కలసి వ్యవసాయశాఖ సంబందిత అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 9100మంది రైతులకు సంబందించి 21,408ఎకరాలలో పంటనష్టం జరిగినట్లు ప్రాధమికంగా గుర్తించామన్నారు. పంటనష్ట నివేదికలను వాస్తవాలతో రూపొందించేండుదుకు వ్యవసాయశాఖలోని 85క్లస్టర్‌లలో, 27క్లస్టర్‌లలో పంటనష్టం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్రంగా సేకరించి నివేదికకు జతపరిచి సమర్పించాలన్నారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఎకరానికి రూ.10వేల నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించినందున నివేదికలో పారదర్శకత లోపిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు, దంతాలపల్లి, కేసముద్రం మండలాల్లో ఎక్కువగా పంటనష్టం జరిగిందని, వ్యవసాయవాఖ అధికారులందరు పంటనష్టం నివేదిక నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పంటనష్టం నివేదికలో రైతుబ్యాంక్ ఖాతా నెంబర్‌తోపాటు ఆధార్‌నెంబర్ నమోదుచేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సమాచారం కొరకు సిపివో కార్యాలయం కంట్రోల్ రూం నెంబర్ 9603607910ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావవేశంలో ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డివో కొమురయ్య, సిపివో సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, సుధాకర్, నాగమణి, ఖుర్షీద్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నడికూడ మద్యం సిండికేట్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలి

### 'వార్త'కు ప్రజల నుండి పాజిటివ్ స్పందన

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మద్యం సిండికేట్ పై అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు ఎక్సైజ్ అధికారులను కోరారు.నడికూడలో జోరుగా మద్యం సిండికేట్ అనే కథాశంపై వార్తా పత్రికలో ప్రచురితం కాగా మండల ప్రజల నుండి వార్తకు మంచి స్పందన కలిగింది.మద్యం సిండికేట్ వలన గ్రామాల్లో అధిక ధరకు మద్యం అమ్మకాలు జరుపుతూ ఇబ్బందులు కలిగిస్తున్నారని కష్టపడి సంపాదించుకున్న కూలీ డబ్బులు మద్యానికే పెట్టాల్సి వస్తుందని దీంతో సామాన్యుల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరారు.అంతే కాకుండా సిండికేట్ వారు గ్రామాల్లో చేస్తున్న నిర్వాకంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బొగ్గు ఉత్పత్తిలో ఏఎమ్మార్ ఘనత..

### బొగ్గు ఉత్పత్తిలో నిర్దేశించిన టార్గెట్ పూర్తి
### మైన్‌లో రక్షణ చర్యల పట్ల జాతీయ అవార్డు

**మల్హార్‌రావు, మార్చి 31, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల ఓపెన్ కాస్ట్ బొగ్గు తవ్వకాల సంస్థ ఏఎమ్మార్ అనేక మైలు రాళ్లను చేరుకుందని ఏఎమ్మార్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనీయర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కేఎస్ఎన్ మూర్తిలు తెలిపారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ..2022-23 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన టార్గెట్ 25లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఒక రోజు ముందుగానే చేరుకున్నామని, గత 25 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత భారీ వర్షాలు కురిసనప్పటికీ అన్ని అడ్డంకులను అధిగమంచి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అధికారులు, సూపర్‌వైజర్‌లు, కార్మికుల కృషి అభినందనీయమని తెలిపారు. సమీప మానేరు నది వరదల నుండి మైన్‌లోకి వరద నీరు రాకుండా 15.6కోట్ల నిధులతో మానేరు తీరాన రక్షణ కట్ట నిర్మాంచామని, కట్టపైన గ్రామస్థుల సౌకర్యార్థం రహదారి నిర్మాణం కూడా పూర్తి చేశామని ఇదే సంవత్సరవ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తి చేసి మైన్‌ను పూర్తి స్థాయి సామర్థ్యానికి చేర్చామని తెలిపారు. ఉత్పత్తిలోనే కాకుండా రక్షణలో కూడా ముందుండే తాడిచర్ల 1కోల్ బ్లాక్ ఓపెన్ క్యాస్ట్‌మైన్ ఎన్నో రక్షణ సంబంధిత అవార్డులను జాతీమ స్థాయిలో గెలుచుకున్నట్లు తెలిపారు. ఉదాహరణకు 1.నేషనల్ సేఫ్టీ అవార్డు, 2.బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీస్ సేఫ్టీ అవార్డు -52వ భద్రతా వారోత్సవ పోటీల్లో అందుకోవడం జరిగిందన్నారు. 3వ సంత్సరం 2020-21లలో వరుసగా బొగ్గు మంత్రిత్వ శాఖ అందించే స్టార్ రేటింగ్‌లో ఫూవ్ స్టార్ రేటింగ్ సాధించడం జరిగిందన్నారు. తాడిచర్ల బొగ్గుగని టాప్ 10లో స్థానం సంపాదించినట్లు తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ ర్యాంకింగ్ సాధించిందన్నారు. మైన్ సేఫ్టీఈ కొరకు ఆఫీసర్స్, సూపర్ వైజర్స్, కార్మికులను నాగపూర్‌లోని ఎన్ఎఫ్‌టి ట్రైనింగ్ సెంటర్‌లో ఇన్ హౌస్ సేఫ్టీ ట్రైనింగ్ కొరకు పంపించినట్లు తెలిపారు. గ్రామస్థుల శ్రేయస్సు కోసం మైన్ ఆవరణలో దేవాలయాలు నిర్మించామని, బయట వ్యక్తులు దేవాలయాలకు నేరుగా రావాడానికి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న కాలంలో మరిన్నీ కార్యక్రమాలు కార్మికుల సంక్షేమం కోసం చేపడుతామని తెలిపారు. మైన్‌కి అవార్డులు రావడానికి అందరి సమిష్టి కృషి ఉందని కార్మికులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్దేశించిన ఉత్పత్తిని సాధజంచినందుకు టియస్ జెన్‌కో సిఎం అండ్ ఎండి డి.ప్రభాకర్ రావు, డైరెక్టర్ డాక్టర్ టిఆర్‌కె రావు(కమర్షియల్ అండ్ ఫ్యూయల్), సి.ఈ పి.బాలరాజు(ఏజెంట్), జనరల్ మేనేజర్ పి,మోహన్ రావు, ఏఎమ్మార్ ఎండి మహేష్ కుమార్ రెడ్డి, సీనీయర్ వైస్ ప్రసిడెంట్లు డి.విశ్వనాథ్ రాజు, టి.శ్రీధర్‌లు హర్షం వ్యక్తం చేస్తూ ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ప్రమాద రహిత ఉత్తపత్తిని సాధిస్తూ ముందుకు సాగాలని, తాడిచర్ల-1 కాల్ బ్లాక్ ఓపెన్ క్యాస్ట్ మైన్ అధికారులను, సూపర్ వైజర్‌లను, కార్మికులను కోరుతున్నట్లు ప్రకటించారు.



